

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

బుధవారం 4 ఫిబ్రవరి 2026 పేజీలు 8


## పెబ్బేరు మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి
- శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి




**పెబ్బేరు సూర్యన్యూస్:** కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కొత్త కాపు శివసేనారెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు. జిల్లెల్ల చిన్నారెడ్డి. శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు బీఫాములను అందజేశారు. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ పెబ్బేరు మున్సిపాలిటీలోని 12 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే అఖండ విజయం సాధిస్తారని ఆయనఅన్నారు. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మాట్లాడుతూ ప్రజలు ప్రతిపక్షాలు నమ్మే పరిస్థితిలో లేరని, గత పదేండ్ల కాలం కేవలం ప్రతిపక్ష నాయకులే బాగుపడ్డారు తప్ప ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఆయన తెలిపారు ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి మాట్లాడుతూ నేటి ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల అందుతున్నాయని తెలిపారు. 1వ వార్డు అభ్యర్థి గంధం కుసుమ. 2 వ వార్డు అభ్యర్థి. సుమిత్ర. 3వ వార్డు అభ్యర్థి. వెంకటరమణ. 4వ వార్డ్ అభ్యర్థి దాసరి జమ్ములమ్మ. 5వ వార్డు అభ్యర్థి భాగ్యలక్ష్మి. 6వ వార్డు అభ్యర్థి తాటికొండ కృష్ణ. 7.వ వార్డు అభ్యర్థి శివ సాయి. 8వ వార్డు అభ్యర్థి. తోకల సత్యనారాయణ. 9వ వార్డు అభ్యర్థి. అక్కి శ్రీనివాస్ గౌడ్. 10.వ వార్డు అభ్యర్థి. బాలరాజు. 11వ అభ్యర్థి షర్విన్.12వ వార్డు అభ్యర్థి. కటికల లక్ష్మి. కాంగ్రెస్ పార్టీ తరఫున బీఫాంలు పొందిన ప్రతి కౌన్సిలర్ అభ్యర్థులందరినీ గెలిపించి తీరుతామని మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీని కైవసం చేసుకుంటుందని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఎన్నికల భద్రతపై డీజీపీ సమీక్ష

- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, రౌడీ షీటర్ల పై ప్రత్యేక నిఘా
- ఎన్నికల చట్టాల అమలుపై పోలీసు అధికారులకు దిశా నిర్దేశం
- స్పష్టమైన ఆదేశాలు

**గద్వాల సూర్య న్యూస్:** మున్సిపాలిటీ ఎన్నికలను పూర్తిగా శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డి ఆదేశించారు. మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్ పాల్గొన్నారు. ఎన్నికల నామినేషన్ దశ నుంచి పోలింగ్, కౌంటింగ్, ఫలితాల అనంతరం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించాలని డీజీపీ సూచించారు. గత ఎన్నికల్లో నేరచరిత్ర కలిగిన వ్యక్తులు, రౌడీషీటర్లు, రిస్క్ ఎలిమెంట్స్‌పై ముందస్తు బైండోవర్ చర్యలు చేపట్టాలని, మున్సిపాలిటీ వారీగా సమస్యాత్మక, పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే ఎన్నికల రోజు, కౌంటింగ్ రోజు మాత్రమే కాకుండా, విజేత ర్యాలీలపై కూడా ముందస్తు నియంత్రణ చర్యలు తీసుకోవాలని డీజీపీ స్పష్టం చేశారు. అలాగే ఎన్నికల చట్టాలపై పోలీసు అధికారులకు పూర్తి అవగాహన కల్పించేందుకు రాష్ట్ర పోలీసు లీగల్ అడ్వైజర్ ఏపూరి రాములు ఎక్సైజ్ చట్టాలు, మున్సిపల్ ఎన్నికల నిబంధనలపై సమగ్ర వివరణ ఇచ్చారు. ఎన్నికల సమయంలో అక్రమ మద్యం తయారీ, నిల్వ, రవాణా, అమ్మకాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు తావు లేకుండా చట్టపరమైన చర్యలు వెంటనే చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు జోగులాంబ గద్వాల్ జిల్లాలో మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో చేపడుతున్న భద్రతా ఏర్పాట్లు, బందోబస్తు ప్రణాళికలు, సున్నిత ప్రాంతాల గుర్తింపు, పోలీసు బలగాల వినియోగం వంటి అంశాలను డీజీపీకి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష సమావేశంలో అదనపు ఎస్పీ కె. శంకర్, గద్వాల డీఎస్పీ మొగిలయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, ఎలక్షన్ సెల్ ఎస్సై కె.టి. మల్లేష్, డీసీఆర్బీ ఎస్సై సుకూర్ తదితరులు పాల్గొన్నారు.





## నానాటికి నాపై ప్రజల్లో ... ప్రేమ పెరుగుతుంది

- రెండున్నర దశాబ్దాలుగా ప్రజా ప్రతినిధిగా ఇక్కడే ఉన్నా
- ఆరవసారి కౌన్సిలర్ గా బరిలో ఉన్న
- నాగర్‌కర్నూల్ 13వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కొత్త శ్రీనివాసులు

నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీలో నామినేషన్ల ఘట్టం పూర్తయి విత్డ్రాల్ కూడా పూర్తి కావడంతో ఆయా పార్టీల అభ్యర్థులు, వివిధ పార్టీలు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించాయి. నాగర్‌కర్నూల్ పట్టణంలోని 13వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం జోరుగా సాగుతుంది. ఇక్కడి నుండి కాంగ్రెస్ పార్టీ తరఫున అభ్యర్థిగా కొత్త శ్రీనివాసులు పోటీ చేస్తున్నాడు ఆయన ప్రచారం ఎలా ఉంది, ప్రజల నుంచి ఎలా ఆదరణ లభిస్తుంది, ఆయన గతంలో చేసిన పనులు ప్రస్తుత ఇస్తున్న హామీలు ఏంటన్న విషయాన్ని సూర్య ప్రతినిధికి ఆయన వివరించారు.

*– నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సూర్యాన్యూస్*



***ప్రశ్న: ప్రచారం ఎలా సాగుతుంది?***

**జవాబు:** బ్రహ్మాండంగా సాగుతుంది. ప్రజలు నాకు బ్రహ్మరథం పడుతున్నారు.

***ప్రశ్న: వార్డ్ ప్రజల నుండి మీ ప్రచారానికి స్పందన ఎలా ఉంది?***

**జవాబు:** చాలా మంచిగా ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సీఎం అయినాక రెండేళ్ల నుంచి మంచి అభివృద్ధి జరుగుతున్నది, రేషన్ కార్డులు గాని ఇంద్రమ్మ ఇల్లు గాని చాలా ఇవ్వడం జరిగింది. ప్రజలు అనుకూలంగా స్పందిస్తున్నారు.

***ప్రశ్న: ఎంతకాలంగా మీరు రాజకీయాల్లో ఉన్నారు?***

**జవాబు:** గత30 సంవత్సరాలుగా రాజకీయాల్లో కొనసాగుతున్నాను.

***ప్రశ్న: మీరు గతంలో ఏమైనా పదవులు చేశారా?***

**జవాబు:** నేను వార్డ్ మెంబర్గా రెండుసార్లు చేశా, ఎంపీటీసీగా ఒకసారి, కౌన్సిలర్గా రెండుసార్లు చేశా.ప్రస్తుతం కౌన్సిలర్‌గా మూడవసారి స్థానిక సంస్థలలో ప్రజాప్రతినిధిగా ఆరవసారి ఎన్నికల బరిలో ఉన్నాను.

***ప్రశ్న: గత రెండున్నర దశాబ్దాలుగా వివిధ స్థాయిల్లో ప్రజాప్రతినిధిగా ఉన్నారు కదా సాధారణంగా వరుసగా పదవిలో ఉన్న వారి పట్ల వ్యతిరేకత ఉంటుంది మీ పట్ల అలా ఏమైనా ఉందా ఉంటే దాన్ని ఎలా ఎదుర్కొంటారు?***

**జవాబు:** నా పట్ల నా వార్డు ప్రజలకు ఎలాంటి వ్యతిరేకత లేదు ప్రతిసారి నా ఓటు బ్యాంకు పెరుగుతూనే ఉంది తగ్గే సమస్యనే లేదు. నేను ఒకనాయకుడిగా కాకుండా ఈవార్డు ప్రజల సేవకుడిగా ఉన్న అందుకే నా పట్ల ప్రజలకు ఎలాంటి వ్యతిరేకత లేదు.

***ప్రశ్న: గత 25 సంవత్సరాలుగా ప్రజాప్రతినిధిగా మీరు ఈ ప్రాంత ప్రజలకు చేసింది ఏమైనా ఉందా?***

**జవాబు:** సిసి రోడ్లు, మురుగు కాలువలు, హైమాక్స్ లైట్లు ఎన్నో పనులు చేశా నా వార్డులో 12 ఐమాక్స్ లైట్లు వేయించా,

మిగతా 2లో

## మక్తల్ మున్సిపల్ బరిలో 65 మంది అభ్యర్థులు

**మక్తల్ సూర్య న్యూస్ :** మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా మంగళవారం మక్తల్ మున్సిపాలిటీలో 22 మంది అభ్యర్థులు తమనామినేషన్లను విత్ డ్రా చేసుకున్నట్లు కమిషనర్ శ్రీరాములు తెలిపారు. 16 వార్డులకు గాను 65 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు ఆయన వెల్లడించారు. బిఎస్పి 8, బిజెపి 14, కాంగ్రెస్ 16, యంఐయం 3, బిఆర్ఎస్ 14, జనసేన 3, స్వతంత్రులు 7 మంది బరిలో ఉన్నట్లు తెలిపారు. ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు కమిషనర్ తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్

### - విద్యారంగం పై పూర్తి నిర్లక్ష్యం

### - పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు హర్షవర్ధన్




**చిన్నచింతకుంట, సూర్య న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని పిడిఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు హర్షవ ర్ధన్ విమర్శించారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయాల్సిన ఆవశ్యకత ఎంతో ఉన్న ఈ బడ్జెట్లో లక్ష 39 కోట్లను విద్యా రంగానికి కేటాయించమంటె 2.6% మాత్రమేనని ఆయన విమర్శించారు. ప్రతిసారి బడ్జెట్ లో విద్యారంగానికి 10 శాతం నిధులు కేటాయించాలని ఎన్నో ఏళ్లుగా డిమాండ్ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. ఈ బడ్జెట్ కార్పోరేట్ అనుకూల బడ్జెట్ అన్నారు. పేదలకు విద్యను దూరం చేసేలా ఈ బడ్జెట్ కేటాయింపులు జరిపారని జాతీయ నూతన విద్యా విధానం ద్వారా జిడిపి 6% నిధులను కేటాయిస్తామని చెప్పినవారే నిధులు కేటాయించకపోవడం దారుణం అన్నారు. కేంద్ర ప్రభుత్వ ద్వంద వైఖరి స్పష్టంగా అర్థమవుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో స్కాలర్షిప్ వంటి వాటికి కేటాయింపులు లేవన్నారు. విద్య అనేది సమానత్వం, ప్రజాస్వామ్యం బలపరిచే మూలాధారం. అలాంటి విద్యకు సరిపడా నిధులు కేటాయించకపోవడం విద్యను ప్రైవేటీకరణ, కార్పోరేటీకరణ, కాషాయీకరణ వైపు అడుగులు వేస్తున్నట్టు తెలుస్తుందన్నారు. విద్య రంగానికి కేటాయింపుల్లో సవరణ చేయకపోతే పి డి ఎస్ యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

## 28వ వార్డు అభివృద్ధి చెందాలంటే కమలం గుర్తుకు ఓటు వేయండి : బిజెపి అభ్యర్థి అమర్నాథ్





**గద్వాల సూర్యన్యూస్:** గద్వాల మున్సిపాలిటీకి జరిగే ఎన్నికలలో కమలం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని 28వ వార్డు బిజెపి అభ్యర్థి అమర్నాథ్ ఓటర్లను కోరారు. మంగళవారం 28వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ బిజెపి పార్టీ తరపున పోటీ చేస్తున్న తనను గెలిపిస్తే వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించ డానికి కృషి చేస్తానని మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ , డీకే స్నిగ్ధ రెడ్డి సహాయ సహకారాలతో వార్డు అభివృద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్య అవగాహన పై కార్యక్రమం




**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళ డిగ్రీ, పీజీ అటాన మస్ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్య సమస్య లపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి అతిథిగా డాక్టర్ టిచేతనారెడ్డి గైనకాలజిస్ట్ హాజరై మాట్లాడుతూ మనమంతా ప్రతి విషయానికి ఏఐపై ఆధారపడడం వలన మానసిక మేధస్సు పై ప్రభావం చూపుతుంది దైనందిన జీవితంలో సరైన సమయానికి ఆహారం, నిద్ర, సోషల్ మీడియా ఎక్కువగా వాడటం, అలానే ఇతరుల దగ్గర ఇలాంటి విషయాలు పంచుకోకుండా ఒంటరిగా ఉండటం వలన నిరాశకు గురికాబడి ప్రవర్తన లోపాలు ఆహార రుగ్మతల వల్ల వంటి మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది. మహిళల్లో రుతు చక్రం కారణంగా నాలుగు హార్మోన్ల అస్థిరత వలన వారిలో ఆరు ముండ్ల అసమతుల్లత ఏర్పడి చిన్న విషయాలకే అతిగా స్పందించడం వంటి మానసిక సమస్యలకు గురి కావడం, ప్రస్తుతం 15 నుండి 29 సంవత్సరాల వయసున్న పిల్లలు ఎక్కువ సంఖ్యలో ఆత్మహత్య లకు పాల్పడుతున్నారు. దీనివల్ల దేశాభివృద్ధిపై ప్రభావం చూపుతుంది. ప్రతి ఒక్కరూ మానసిక ఆరోగ్యం కొరకు దైనందిన జీవితంలో సరైన వ్యాయామం, ఆరోగ్యకరమైన ఆహారం, కొద్ది మొత్తంలోనే కెఫిన్ మరియు ఆల్కహాల్ తీసుకోవడం, క్రమం తప్పకుండా నిద్రపోవడం, సామాజికంగా అందరితో కలిసి పోవడం, మనకు అనుకూలమైన వాస్తవిక లక్ష్యాలను నిర్దేశించుకోవడం, అధిక మోతాదులో మెడిసిన్స్ తీసుకోకపోవడం వలన ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలమని మానసిక ఆరోగ్యం ఎంత ముఖ్యమో దానిని నిర్లక్ష్యం చేయకుండా ఎలా సంరక్షించుకోవాలో విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్. అమాన ముంతాజ్ జహాన్, ప్రిన్సిపాల్. డాక్టర్. పద్మ అనురాధ, ఇ.క్యూ.ఏ.సి. కొ.ఆర్డినేటర్ డాక్టర్. జె. శ్రీదేవి, జంతుశాస్త్ర విభాగాధిపతి. డాక్టర్. యం. ప్రవీణ్ కుమార్, మహిళా సాధికారత ఇంచార్జ్. వాసంతి, డాక్టర్. పి. విజయలక్ష్మీ, జంతుశాస్త్ర అధ్యాపకులు, అధిక సంఖ్యలో విద్యార్థినిలు హాజరయ్యారు.

## సేంద్రియ సాగు అన్ని విధాల మేలు



**కోస్గి సూర్య న్యూస్:** వ్యవసాయ సాగులో సేంద్రీయ పద్ధతులు పాటించడం అన్ని విధాలుగా ఎంతో మేలని విద్యార్థులు రైతులకు అవగాహన కల్పించారు. నారాయణపేట జిల్లా కోస్గి మండలం మీర్జాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎర్త్ క్లబ్ విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా మంగళవారం వ్యవసాయ పొలాల దగ్గర రైతులను కలుసుకున్నారు. వరి సాగులో అధిక శాతం యూరియా వాడటం వల్ల ఆరోగ్యాలతో పాటు పర్యావరణం పై చూపుతున్న దుష్ప్రభావాలను వారికి వివరించారు. ప్రమాదకర రసాయన మందులు, ఎరువులకు బదులుగా సహజ క్రిమిసంహారక మందులు ఎరువులు వాడాల్సిన ఆవశ్యకతపై రైతులతో విద్యార్థులు చర్చించారు. అవసరానికి మించి రసాయన మందులు పిచికారీ చేయడం నేల సారవంతం కోల్పోయి కాలుష్య భరితంగా మారుతున్నదని విద్యార్థులు వివరించారు. అదనపు ఆదాయం కోసం రైతులు నిర్వహిస్తున్న వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను సందర్శించారు. పాడి పరిశ్రమ, కోళ్ల పరిశ్రమ, గొర్రెల పెంపకం వంటి రంగాలు రైతులకు ఉపయోగపడుతున్న తీరు పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. ఆధునిక వ్యవసాయ పనిముట్లు వాటి పనితీరు గురించి తెలుసుకున్నారు. ఆర్థిక భారం తగ్గించడంతోపాటు సమయాన్ని ఆదా చేయడం కూలీల కొరతను అధికమించడంలో తోడ్పడుతున్న వివిధ రకాల ఆధునిక వ్యవసాయ పనిముట్లను వాటి పనితీరును పరిశీలించారు. వ్యవసాయ ఉత్పత్తులు సవాళ్లు.. అనే పాఠ్యంశ భోధనలో భాగంగా అదనపు ప్రత్యక్ష అవగాహన కోసం ఎంపిక చేసుకున్న ప్రాజెక్ట్ కోసం ఈ క్షేత్ర పర్యటన జరిగిందని పాఠశాల ఎర్త్ క్లబ్ సమన్వయ కర్తవార్ల మల్లేశం తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనార్దన్ రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి జూపల్లి ఆదేశాలతో కల్వకోల్‌లో పైపులైన్ పనులు ప్రారంభం

### - సమస్యలు నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్న ఉపసర్పంచ్ గువ్వలి కురుమయ్య



**పెద్దకొత్తపల్లి, సూర్య న్యూస్:** మండల పరిధిలోని కల్వకోల్ గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గ్రామ ఉపసర్పంచ్ కురుమయ్య జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్లగా మంత్రి జూపల్లి కృష్ణారావు వెంటనే స్పందించి గ్రామంలో వీధి పైపులైన్ వేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు మంగళవారం కల్వకోల్ గ్రామంలో పైపులైన్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ కురుమయ్య కొబ్బరికాయ కొట్టి పైపులైన్ పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమయ్యే దిశగా ఈ పనులు కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో మంత్రి జూపల్లి కృష్ణారావు అండతో ముందుంటామని ధీమా వ్యక్తం చేశారు. గ్రామంలో ప్రజలకు ఏవైనా సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఉపసర్పంచ్ కురుమయ్య గ్రామస్తులను కోరారు. ప్రజల అవసరాలను గుర్తించి తక్షణమే స్పందిస్తున్న మంత్రికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నలవల రమేష్, అమ్మపల్లి శ్రీశైలం, చటమోని మమత, కద్తల జ్యోతి, తిరుపతమ్మలతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు గువ్వల రాముడు, మధన్ గోపాల్, బిచ్చన్నగౌడ్, శివగౌడ్, పుట్ట రాముడు, ఎమ్‌డీ వలి, సాయి, బషీర్, మల్లేష్, కురుమూర్తి రెడ్డి, వకీల్ రామకృష్ణ, బాచారం రాముడు, పూజారి నరసింహ, పూజారి కురుమయ్య, గువ్వలి జంపయ్య పాల్గొన్నారు. అలాగే సీపీఐ నాయకులు కోళ్ల యేసయ్య, చెంది రామస్వామి, ఆర్య శివతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు హాజరయ్యారు. గ్రామంలో తాగునీటి సమస్య త్వరలోనే పూర్తిగా పరిష్కారమవుతుందన్న నమ్మకంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## నానాటికి నాపై ప్రజల్లో ప్రేమ పెరుగుతుంది

(మొదటిపేజీ తరువాయి)

వాటర్ ట్యాంక్ కట్టించా, స్మశాన వాటిక అభివృద్ధి చేశా తర్వాత అండర్ డ్రైనేజీ ఏర్పాటు చేయించా ఇంటింటికి నల్ల ఇచ్చా ఈ ప్రాంతాల్లో 24 గంటలు కులాయి నీళ్లు వస్తూనే ఉంటాయి. కుటుంబాలు పెరిగిన ఎంతోకాలంగా రేషన్ కార్డు లేక అవస్థలు పడుతున్న వారికి కొత్త రేషన్ కార్డులు ఇప్పించ ,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించా మా వార్డులో 45 ఇండ్లు మంజూరు కాగా అందులో 30 ఏళ్ల ప్రారంభించారు. మా 13వ వార్డులో 8 బోర్లు వేయించా అవన్నీ రెగ్యులర్గా మీరు అందిస్తూనే ఉన్నాయి.

***ప్రశ్న: ప్రభుత్వ పరంగా చేసిన పనులు కాకుండా మీరు వ్యక్తిగతంగా ఓ ప్రజాప్రతినిధిగా మీ వార్డు ప్రజలకు గాని ఇతర ప్రజలు కానీ గుర్తుండిపోయాలా చేసింది ఏంటి***

**జవాబు:** నేను వ్యక్తిగతంగా మా ఏరియాలో ఎవరికైనా అనారోగ్యంతో గురై బాధపడుతుంటే నా సొంత డబ్బుతో ట్రీట్మెంట్ చేయించా నా సొంత కారు కూడా ఇచ్చి వారిని ఆసుపత్రులకు తరలింపు చేశా తర్వాత బీదవారు చనిపోతే అంత్యక్రియలకు కూడా సహాయం చేశా స్వయంగా దగ్గర ఉండి అంత్యక్రియలు చేయించా పేదవారి పెళ్లిళ్లకు మెట్టెలు మాంగల్యాలు కూడా నా వంతు సహాయంగా అందిచ్చా ,నా వార్డులోని పేద ప్రజలకు ఎన్నో రకాలుగా సహాయం చేసి ఆదుకున్న. ఆపదలో ఉన్నవారు అర్ధరాత్రి ఫోన్ చేసిన నేను వెళ్లి వారినీ ఆదుకున్న

***ప్రశ్న: ఇటీవల అంటే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఈ రెండున్నర సంవత్సరాలలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ,ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి సహకారంతో చేసిన అభివృద్ధి పనులు ఏమైనా చెప్పుకోదగ్గవి ఉన్నాయా ?***

**జవాబు:** ఉన్నాయి దామోదర్ రెడ్డి ఎమ్మెల్సీ ,ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ప్రభుత్వపరంగా అందించిన సహాయంతో పెండింగ్లో ఉన్న చాలా పనులను క్లియర్ చేయించా . ఇటీవలే దాదాపు ఒక కోటి రూపాయలు మంజూరు చేస్తే డ్రైనేజీలు ,సిసి రోడ్లు ఇతర ఎన్నో పనులు పూర్తి చేయించా

***ప్రశ్న: ఈ 13వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలు తీరని సమస్యలు ఏమైనా గుర్తించారా? తాజాగా ప్రధానమైన సమస్య ఏముంది? దాన్ని తీర్చడానికి మీరు ఏం చేయబోతున్నారు?***

**జవాబు:** ప్రధాన సమస్య అంటూ ఏదీ లేదు కాకపోతే పింఛన్ల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు గత ప్రభుత్వం వైఖరి వల్ల ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు ప్రస్తుత ప్రభుత్వం సర్వే చేయించింది కొత్త పింఛన్లు ఇచ్చేందుకు ఆలోచన చేస్తుంది ప్రభుత్వం ఎప్పుడు పింఛన్లు కొత్తగా మంజూరు చేసిన మా వార్డ్ వాళ్లకు కచ్చితంగా ఇప్పించే ప్రయత్నం చేస్తా. నాగర్ కర్నూల్ మున్సిపల్ 13వ వార్డులో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి కొత్త శ్రీనివాసులే కావాలని కోరుకుంటున్నారు నేను గత రెండున్నర దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్న వార్డు సభ్యుడుగా ఒక కౌన్సిలర్ గానే కాకుండా వ్యక్తిగత ప్రజాసేవకుడిగా ప్రజలతో మమేకమై ఉన్నా అందువల్ల ప్రజలలో నాపై ఎలాంటి వ్యతిరేకత లేకపోగా నన్ను ఆదరిస్తున్నారు అందరూ శ్రీనన్ననే కావాలని అభిప్రాయంతో ఉన్నారు వాళ్ళు ఇచ్చే స్లోగానే నా ఎన్నికల ప్రచారంలో ఒక ఉత్తేజంగా మారుతుంది.

## లిటిల్ బడ్స్ విద్యార్థి లోకేష్‌కు బంగారు పతకాలు

### - రాష్ట్ర స్థాయి పారా అథ్లెటిక్స్‌లో రెండు స్వర్ణాలు



**పెద్దకొత్తపల్లి. సూర్యా న్యూస్:** మండల కేంద్రంలోని లిటిల్ బడ్స్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న గోపాల లోకేష్ రాష్ట్ర స్థాయి క్రీడల్లో ప్రతిభ చాటి బంగారు పతకాలు సాధించి పాఠశాలకే గర్వకారణంగా నిలిచాడు. పారాస్పోర్ట్స్ అసోసియేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన 8వ సీనియర్ రాష్ట్ర పారా అథ్లెటిక్స్ పోటీల్లో లోకేష్ షాట్ పుట్ జావలిన్ త్రో విభాగాల్లో ప్రథమ స్థానంలో నిలిచి రెండు బంగారు పతకాలు సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రఘుపతి రెడ్డి విద్యార్థి లోకేష్‌ను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి తన తల్లిదండ్రులకు, గ్రామానికి, రాష్ట్రానికి, దేశానికి పేరుప్రతిష్ఠలు తీసుకురావాలని ఆశీర్వదించారు. లోకేష్ సాధించిన విజయానికి పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు కరతాళ ధ్వనులతో అభినందనలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ విజయం ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.

## బిఆర్ఎస్ బిజెపి ఆధ్వర్యంలో అనుమతులు లేకుండా ఎర్ర మట్టి తరలింపు పై తాసిల్దార్‌కు వినతి పత్రం



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో గ్రామ పెద్దచెరువులో అక్రమంగా నీటిని గ్రామ పంచాయతీ తీర్మానం లేకుండా మరికల్ మండల తహసీల్దార్ కి సమాచారం లేకుండా గ్రామ ప్రజల దాహార్తిని రైతుల సమస్యలను గుర్తించకుండా పెద్ద చెరువు నీటిని బయటకు విడుదల చేసినందుకు బిఆర్ఎస్ బిజెపి నాయకుల ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కి ఫిర్యాదు చేస్తూ ప్రభుత్వ కాలువ పక్కన ఉన్నటువంటి మొరం ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ కొంతమంది నాయకులు అండతో అక్రమంగా తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోగలరని తహసీల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మరికల్ మండల అధ్యక్షుడు మంగలి వేణుగోపాల్. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లంబడి తిరుపతయ్య, వార్డు సభ్యుల సురిటి చంద్రశేఖర్, నాయకులు కస్పె శ్రీనివాసులు, బాలరాజ్ గౌడ్, స్వామి, వడ్డే శ్రీరామ్, బాలకృష్ణ, రవి గౌడ్ కృష్ణయ్య, రమేష్ పాల్గొన్నారు.

## పదర అమ్రాబాద్ మండలాలలో ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు

### - ఏఐఎస్ఎఫ్ నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్



**పదర. సూర్యన్యూస్:** పదర అమ్రాబాద్ మండలాలలోని పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నాడు ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమ చేపట్టినట్లు ఏఐ ఎస్ ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ సమాజానికైనా అవసరమైన సామాజిక. ఆర్థిక. రాజకీయ. నైతిక. వైజ్ఞానిక విద్యను నేటి పాలకులు భ్రష్టు పట్టిస్తున్నారని విద్యా రంగం సమస్యల పరిష్కారం కోసం సమరశీల ఉద్యమాలు చేయాలని ఆయన సూచించారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించకుండా కొత్త సమస్యలను సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు కేంద్రం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం 2020 కుట్రపూరితంగా అమలు చేయడం దురదృష్టకరమని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదని ఆయన ఆరోపించారు.. ఈనెల 7న అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభ నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభకు ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని ప్రేమ్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ సమితి మండల కార్యదర్శిగా ఇందు. అధ్యక్షులుగా బాలాజీ. సహాయ కార్యదర్శిగా రాధా. ఉపాధ్యక్షులుగా వినయ్. కోశాధికారిగా గీత. అదేవిధంగా అమ్రాబాద్ కమిటీని కూడా ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట నియోజకవర్గ కార్యదర్శి మధు. జిల్లా నాయకుడు నరేష్. శిల్ప. కల్పన. అఖిల. రవి. నరేష్. అరవింద్. తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుల కేటాయింపులో పొరపాట్లకు తావివ్వొద్దు

- నిబంధనల ప్రకారం అభ్యర్థులకు గుర్తులను కేటాయించాలి
- తెలుగు అక్షర క్రమం ఆధారంగానే అభ్యర్థుల క్రమ సంఖ్య ఉండేలా చూసుకోవాలి
- జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల గుర్తుల కేటాయింపు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. జాతీయ, రాష్ట్ర గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల గుర్తులను అభ్యర్థుల పేర్లలోని తెలుగు అక్షరమాల క్రమానుసారంగా కేటాయించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మంగళవారం నాగర్ కర్నూల్ మున్సిపల్ కార్యాలయంలో ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా, వార్డుల వారీగా దాఖలైన నామినేషన్ల ఆధారంగా రూపొందించిన అభ్యర్థుల జాబితాలను రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు కలెక్టర్‌కు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. అభ్యర్థుల పేర్ల ఆధారంగా తెలుగు అక్షరమాల క్రమంలో తయారు చేసిన జాబితాలను, నామినేషన్ల ఉపసంహరణ అనంతరం వివిధ రాజకీయ పార్టీల తరఫున, అలాగే స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారికి ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం గుర్తుల కేటాయింపు జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నామినేషన్ ఉపసంహరణ, గుర్తుల కేటాయింపుపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఎన్నికల బరిలో నుంచి తప్పుకోవాలనుకునే అభ్యర్థులు స్వయంగా హాజరై ఉపసంహరణ పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతినిధి లేదా ఏజెంట్ ద్వారా ఉపసంహరణ పత్రాలు అందజేసిన సందర్భంలో తప్పనిసరిగా సంబంధిత అభ్యర్థికి ఫోన్ చేసి నిర్ధారణ చేసుకోవడంతో పాటు పత్రాలపై ఉన్న సంతకాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఈ సందర్భంగా అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా జాతీయ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థుల అధికారిక బీ-ఫారమ్‌లను కూడా కలెక్టర్ పరిశీలించారు. ఆయా పార్టీలు మొదటగా వెల్లడించిన ఫారం-ఏ ఆధారంగానే బీ-ఫారమ్‌లు సమర్పించబడ్డాయా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈరోజు మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, ఎన్నికల విధులను నిబంధనల ప్రకారం పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ ఆర్డీవో సురేష్, నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, నాగర్ కర్నూల్ తహసిల్దార్ తబితా రాణి, వివిధ వార్డులకు సంబంధించిన రిటర్నింగ్ అధికారులు తదితరులు ఉన్నారు.

## మండల స్థాయి సీఎం కప్ టోర్నమెంట్ కం సెలక్షన్స్ ప్రారంభించిన గ్రామ సర్పంచ్ విజయకుమార్ ఎంపీడీవో కృష్ణమోహన్ ఎమ్మార్వో నరేందర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాపరెడ్డి






**ధరూర్ సూర్యన్యూస్:** మండల కేంద్రంలోని పీఎం శ్రీ జడ్పీహెచ్‌ఎస్ ధరూర్ నందు మండల స్థాయి సీఎంకప్ టోర్నమెంట్ అండ్ సెలెక్షన్స్ ప్రారంభించిన ధరూర్ సర్పంచ్ డిఆర్ విజయ్ కుమార్ ఎంపీడీవో కృష్ణమోహన్ ఎమ్మార్వో బినరేందర్ జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు ప్రతాపరెడ్డి మండలంలోని వివిధ గ్రామాల నుంచి 200 నుంచి 250 మంది క్రీడాకారులు ఈ టోర్నమెంట్‌లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ డిఆర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన సెకండ్ ఎడిషన్ సీఎం కప్పు-2025-26 పల్లె నుంచి ప్రపంచ స్థాయికి విజేతలను వెలుగు తీసే కార్యక్రమంలో అందరూ యువతి యువకులు పాల్గొని మీయొక్క ప్రతిభను కనబరచాలని మండల స్థాయి నుంచి జాతీయ ప్రపంచ స్థాయిలో వెలగాలని అన్నారు అలాగే క్రీడలు ఆరోగ్యాన్ని ఇస్తాయని అన్నారు. వేరే గ్రామాలనుంచి వచ్చిన విద్యార్థులకు సర్పంచ్ డి.ఆర్. విజయ్ కుమార్ భోజన వసతి ఏర్పాటు చేశారు. క్రీడాకారులు సీఎం కప్ టోర్నమెంటు మంచి ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి రాష్ట్రస్థాయికి జాతీయ స్థాయికి ఎదగాలని క్రీడాకారులకు సూచించారు క్రమశిక్షణతో ఆటలను ప్రాక్టీస్ చేస్తే ఉన్నత స్థాయికి ఎదుగుతారని సూచించారు సీఎం కప్ యొక్క ముఖ్య ఉద్దేశము గ్రామ స్థాయి లో ఉన్న క్రీడాకారులను వెలికి తీసి జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేయడమే ఈ క్రీడ యొక్క ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు వెంకట రాములు, ఉమాకాంత్, నగేష్ బాబు వి.శ్రీనివాసులు చిన్న నరసింహులు, అధికారులు,మరియు చిరు, రాములు,సంజీవ్,పెద్ద దేవన్న, క్రీడాకారులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యావంతులతోనే దేశ ప్రగతి సాధ్యం

### - రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో గ్రూపు 1 అధికారులు







**పదర. సూర్యన్యూస్:** విద్యావంతులతోనే దేశ ప్రగతి సాధ్యమవుతుందని గ్రూప్ 1 అధికారులు తెలిపారు. రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా పదిమంది గ్రూప్ 1 అధికారుల బృందం. ఎక్సైజ్ సూపర్ ఇండెంట్. డీఎస్పీలు. డిప్యూటీ కలెక్టర్. అమ్రాబాద్ మండల పరిధిలోని మన్ననూర్ గిరిజన గురుకుల విద్యాలయం పి టీజీలో క్షేత్రస్థాయి రెండు రోజుల పరిశీలన ముగింపు కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థి దశ అత్యంత కీలకమైనదని క్రమశిక్షణ పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యాభ్యాసం భారంగా కాకుండా జ్ఞానాన్ని పెంపొందించే సాధనంగా భావించాలని అన్నారు. సమయాన్ని వృథా చేయకుండా లక్ష్యసాధనలో ముందుకు సాగాలని ముఖ్యంగా చిన్నపిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత. సమయపాలన అలవర్చుకోవాలని సూచించారు. సకాలంలో భోజనాలు చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు మందలించారని బడి మానవద్దని అన్నారు. విద్యార్థులే తమ తల్లిదండ్రులకు నచ్చచెప్పి పాఠశాలకు వెళ్లాలని సూచించారు. కుటుంబం బాగు పడితే నే దేశం బాగుపడినట్లు అని దేశ ప్రగతికి మనమే కారణం కావాలని గ్రూప్ 1 అధికారులు విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నిమ్మల నిమ్మల పద్మావతి మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రూప్ 1 అధికారులుగా ఎంపికైన వారు శిక్షణ అనంతరం ప్రజలకు పారదర్శకమైన సమర్థవంతమైన అందిస్తారని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం. విద్యార్థులు తదితరులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
4 ఫిబ్రవరి 2026

## నాయిని రాఘవులు ఔదర్యం

### - పాఠశాల విద్యార్థులకు నోటుబుక్కుల అందజేత





**బాలానగర్ సూర్య :** మాజీ మంత్రి లక్ష్మారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మొదంపల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు రాఘవులు మాది ఏఎంసి డైరెక్టర్ శివానందరెడ్డి, మాజీ సర్పంచ్ భైరమోని గురుపాదంతో కలిసి పాఠశాల విద్యార్థులకు నోటుబుక్కులను అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సందర్భంగా రాఘవులు శివానందరెడ్డి గురుపాదం తదితరులు మాట్లాడుతూ జడ్చర్ల మాజీ శాసనసభ్యులు మాజీ మంత్రి లక్ష్మారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు నోట్ బుక్కులు అందజేయడం చాలా సంతోషకరమైన విషయమని ఈ సందర్భంగా రాఘవులుకు ప్రత్యేక కృతజ్ఞతలు వారు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు కర్రకోట రాజు, భైరమోని నవీన్, అంబటి సత్యనారాయణ, భైరమోని మధు, శ్రీకాంత్, చెన్నయ్య, కుమార్, అరవింద్, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి జన్మదిన వేడుకలు



**నవాబుపేట్ సూర్యన్యూస్:** బీఆర్ఎస్ పార్టీజిల్లా అధ్యక్షుడు,మాజీ మంత్రి,డాక్టర్ సి.లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ అధ్యక్షుడు మాడెమోని నర్సింహులు,మాజీ జడ్పీటీసీ రవీందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి లక్ష్మారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెల్పి,జడ్చర్లలోని ప్రేమ్ రంగా గార్డెన్లో నిర్వహించే మెగా రక్తదాన శిబిరానికి భారీగా మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఇందిరాదేవి,ప్రతాప్,మాజీ ఎంపీపీ శ్రీనివాస్,గోపాల్ గౌడ్, తాహెర్, మెండే అంజయ్య,మెండే శ్రీను, వివిధ గ్రామాల సర్పంచులు రంజిత్ కుమార్ గౌడ్, తోటరాములు, సేవ్యా నాయక్, బాలరాజు, రాఘవేందర్, రుద్రారం రవి, కమలమ్మకుమార్, బాలకిష్టమ్మ రాములు, బాలయ్య, సుమతిరవి, సునీత ఆంజనేయులు, అనసూయ యాదయ్య, యాదగిరి, భీమయ్య, విశాలశివకుమార్, వెంకటయ్య, మండలంలోని మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, మాడెమోని రాజు,శేఖర్ రెడ్డి, జహీర్, ప్రకాష్, ఫయాజ్, ఇర్షన్, శేఖర్ రెడ్డి, రమేష్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు కర్ని విద్యార్థుల ఎంపిక



**మక్తల్ సూర్యన్యూస్:** జనవరి 18, 19 ,20 తేదీలలో నారాయణపేట్ మినీ స్టేడియం గ్రౌండ్‌లో జరిగిన 35వ తెలంగాణ సబ్ జూనియర్ బాల బాలికల ఖో-ఖో పోటీలలో, మక్తల్ మండలం జడ్.పి.హెచ్.ఎస్ కర్ని విద్యార్థులు డి .అరవింద్, బి .రేవతిలో పాల్గొని, ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి ఖో-ఖో పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బి.రూప తెలిపారు. జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన కర్ని విద్యార్థులు అరవింద్, రేవతి ఈనెల 1 నుండి ఫిబ్రవరి 5 వరకు హర్యానా రాష్ట్రం కురుక్షేత్ర లో ప్రస్తుతము జరుగుచున్న 35వ ఖో-ఖో సబ్ జూనియర్ జాతీయ స్థాయి పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరఫున ఆడుతున్నారని బి.రూప హర్యానా రాష్ట్రం నుండి ఫోన్ ద్వారా విలేకరులకు సమాచారం ఇచ్చారు. బి. రూప తెలంగాణ రాష్ట్రం నుండి టెక్నికల్ అఫీషియల్‌గా వెళ్లారు. జాతీయస్థాయి ఖోఖో క్రీడలకు ఎంపికైన విద్యార్థులను, అందుకు కృషి చేసిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బి.రూపను తెలంగాణ ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎన్. కృష్ణమూర్తి, బి.గోపాలం, విలియం పాఠశాల జిహెచ్ఎం వెంకటయ్య, సర్పంచ్ రాధా దత్తు, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

# విద్యార్థుల ఆకలిని తీర్చిన ఉపసర్పంచ్ మూగ జగదీష్

### - ముష్టిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అల్పాహార వంట సరుకుల అందజేత



**పెదకొత్తపల్లి. సూర్యన్యూస్:** మండలపరిధిలోని ముష్టిపల్లి గ్రామంలో గ్రామాభివృద్ధితో పాటు విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా గ్రామ ఉపసర్పంచ్ మూగ జగదీష్ మరోసారి తన సేవా దృక్పథాన్నిచాటుకున్నారు. ముష్టిపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించేందుకు ఆయన సొంత ఖర్చులతో వంట సరుకులను పాఠశాలకు అందజేశారు. విద్యార్థులు ఆకలితో చదువుకు దూరం కాకుండా ఉండాలనే మంచి ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామంలో ప్రశంసలు అందుకుంటోంది. ఉపసర్పంచ్ జగదీష్ చొరవతో విద్యార్థుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని మరింత పెంచుతాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కృష్ణమ్మ విష్ణు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం పాల్గొని ఉపసర్పంచ్‌ను అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తే గ్రామానికి బలమని పేర్కొంటూ, ఇటువంటి కార్యక్రమాలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. గ్రామ యువకులు వట్టిపల్లి కురుమూర్తి, వెంకటేష్, రాముడు తదితరులు పాల్గొని కార్యక్రమానికి సహకరించారు. భారతీయ జనతా పార్టీకి చెందిన నాయకులు రాముడు, నరసింహ, జయరాముడు, శ్రీరామ్, హుస్సేన్, ఖాజా, బీజేపీ వార్డు సభ్యులు పార్వతమ్మ, బాలరాజు, పార్టీ కార్యకర్తలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.గ్రామస్థులు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు ఇలాంటి సామాజిక బాధ్యతతో ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి స్పందించిన ఉపసర్పంచ్ జగదీష్ సేవా మనసుకు గ్రామం మొత్తం కృతజ్ఞతలు తెలియజేసింది.

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు బీఫాంలు అందజేత



**కోస్గి సూర్య న్యూస్:** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు రెబల్ అభ్యర్థుల బెడద లేకుండా పూర్తిగా సమన్వయంతో కాంగ్రెస్ పార్టీ నుండి ఒకే అభ్యర్థిని ఉండే విధంగా చర్యలు తీసుకున్నామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఏనుముల తిరుపతి రెడ్డి అన్నారు.మంగళవారం కోస్గి మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులకు బీఫామ్ లు అందించారు. ఈసందర్భంగా జిల్లా కాగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి హాజరై మాట్లాడుతూ కోస్గి మున్సిపల్ లోని 16 వార్డులు గెలిచి ముఖ్యమంత్రికి గిఫ్ట్ గా ఇవ్వాలని అందుకు అనుగుణంగా పనిచేయాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సమిష్టిగా పనిచేసి పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని అన్నారు. వందల కోట్ల రూపాయలతో ఇప్పటికే మున్సిపల్ వార్డుల్లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని,కోస్గిలో జరుగుతున్న అభివృద్ధి పనుల విషయం ప్రజలకు వివరించలని అన్నారు.అదే విదంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ వార్ల విజయకుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కంకణ బద్ధులై పని చేయాలన్నారు. కోస్గి మున్సిపల్ లో 16 వార్డులలో పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు సహకారం అంధించాలని అన్నారు.కోస్గి ప్రజలు విజ్ఞతతో ఆలోచించి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కోస్గి మున్సిపాలిటీ సంపూర్ణ అభివృద్ధి సాధిస్తుందని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తమ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కోసిగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘువరన్ రెడ్డి. మాజీ సర్పంచ్ నాగులపల్లి నరేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నకిష్టప్ప, మాసుల నరసింహులు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు కాల్వ సమస్యలపై అమ్రాబాద్ సర్పంచ్‌కు వినతి పత్రం ఇచ్చిన ఏడవ వార్డు సభ్యులు



**పదర. సూర్యన్యూస్:** మండలకేంద్రంలోని ఏడో వార్డులో గ్రంథాలయం నుండి చిన్న మసీదు వరకు ఉన్న సీసీ రోడ్డు. మురికి కాలువ సమస్యపై మంగళవారం నాడు ఏడవ వార్డు ప్రజలు అమ్రాబాద్ కార్యాలయంలో సర్పంచ్ చిగుళ్ల కోటయ్య కు వినతి పత్రం ఇచ్చారు. సీసీ రోడ్డు మురికి కాలువ లేని కారణంగా మురుగునీరు. వర్షపు నీరు రోడ్డుపైకి వస్తుందని దీంతో మహిళలు. విద్యార్థులు. వృద్ధులు రోజు ప్రమాదాల గురవుతున్నారని ప్రజలు సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి సానుకూలంగా స్పందించిన సర్పంచ్ చిగుళ్ల కోటయ్య మాట్లాడుతూ త్వరలో ఈ పనులు పూర్తి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని ఏడవ వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏడో వార్డు సభ్యులు అక్రమ్. జానీ. మోహన్. జహంగీర్. బాలేశ్వర్. నాసరయ్య. రహీం. అస్లాం. సాజిద్. కృష్ణయ్య. పరమేష్. ఉన్నారు.

# జనరల్ స్థానాల్లో బీసీ అభ్యర్థులను గెలిపించండి

### - జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దయ్య యాదవ్



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను గెలిపించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దయ్య యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఈ సందర్భంగా పెద్దయ్య యాదవ్ మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం 56 శాతం పైగా ఉన్న బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన మండిపడ్డారు. రాజ్యాధికారంతోనే బీసీలకు న్యాయం జరుగుతుందని ఆ దిశగా బీసీలందరూ ఏకతాటిపైకి వచ్చి బీసీ అభ్యర్థులకు మద్దతు పలకాలని ఆయన సూచించారు, మున్సిపల్ ఎన్నికల్లో వివిధ పార్టీలలో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులు, ఇండిపెండెంట్, జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులకు మన ఓటు మనం వేసుకుని గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు, స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్న బీసీల తలరాతలు మారడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, బీసీల ఓటు బ్యాంకును వాడుకుంటున్నాయా తప్ప ఏ రాజకీయ పార్టీలు బీసీలకు న్యాయం చేయడం లేదని ఆయన మండిపడ్డారు, బీసీలందరూ చైతన్యవంతులయ్యారని ఓటుతోనే బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో బీసీల సత్తా ఏంటో చూపాలని నకినమోని పెద్దయ్య యాదవ్ పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల బిఫామ్‌లను ఆర్ఓకి అందజేసిన బిఆర్ఎస్ పార్టీ



**గద్వాల సూర్య న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ ఆఫీసు నందు గద్వాల మున్సిపాలిటీ 37వార్డుల బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల బిఫామ్‌లను స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి డా.అంజనేయ గౌడ్, బాసు హనుమంతు నాయుడు ఎన్నికల ఆర్ఓకి అందజేశారు. వీరితో పాటు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జి.రాఘవేంద్ర రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మరియు తదితరులు ఉన్నారు.

## ముగిసిన ఉపసంహారణ బరిలో 41 గురు అత్యధికంగా ఐదో వార్డ్



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** ఆత్మకూరు మున్సిపల్ ఎన్నికల్లో వివిధ పార్టీలకు చెందిన నాయకులు 70 మంది నామినేషన్ వేశారు. మంగళవారం ఉపసవారాల సందర్భంగా 29 గురు ఉపసంహారించుకోగా 41 పోటీలో. వార్డుల వారీగా చూసినట్లయితే ఒకటో వార్డు నలుగురు, రెండవ వార్డు అయిదు ,మూడో వార్డు రెండు, నాలుగో వార్డ్ 4 , పదవ వ వార్డు ఆరు ,ఆరో వార్డు ముగ్గురు ,ఏడవ వార్డు నలుగురు, ఎనిమిదో వార్డు నలుగురు, తొమ్మిదో వార్డు నలుగురు, పదో వార్డు ఐదుగురు, పోటుపడుతున్నారు.

## అందుబాటులో ఉండి సేవ చేస్తా

### - 16వ వార్డు బిజెపి అభ్యర్థి వడ్త్య జ్యోతి లక్ష్మణ్ నాయక్



**మహబూబ్‌నగర్ బ్యూరో, సూర్య న్యూస్:** మహబూబ్‌నగర్ కార్పోరేషన్ పరిధిలోని 16వ వార్డు అయిన హనుమాన్ చెరువు, మహమ్మద్‌ఖాన్‌పల్లి, బోయపల్లి, చౌడుకుచ్చ ప్రాంతాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తాను అని 16వ వార్డు బిజెపి అభ్యర్థి వడ్త్య జ్యోతి లక్ష్మణ్ నాయక్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఆయా ప్రాంతాలలో ప్రచారం నిర్వహించారు. తెలంగాణ చౌరస్తాలో గత 20 సం॥ల నుండి చెరుకు బండి నిర్వహిస్తు అందరితో మంచి సంబంధాలు కలిగి ఉన్నాను. కార్పోరేటర్‌గా తనను గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానన్నారు. వార్డులో కార్యాలయం ఏర్పాటు చేసుకొని ప్రతి నెల ఒకటవ తేదిన సమావేశం నిర్వహిస్తానన్నారు. తనను గెలిపిస్తే అండర్‌గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణం, రోడ్లు, విధి దీపాలు, తాగునీటి సమస్య తీరుస్తానన్నారు. కేంద్ర నిధులతో పాటు యంపి నిధులను తీసుకొచ్చి వార్డు అభివృద్ధి కృషి చేస్తాను.

## మరోసారి ఆశీర్వదించండి

### - 26వ వార్డు టిఆర్‌యస్ అభ్యర్థి నవకాంత్



**మహబూబ్‌నగర్ బ్యూరో, సూర్యన్యూస్:** జరుగబోయే మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో తనను మరోసారి గెలిపించి ఆశీర్వదిస్తే వార్డుని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని 26వ వార్డు టిఆర్‌యస్ అభ్యర్థి నవకాంత్ ప్రజలకు హామీ ఇస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శివశక్తి నగర్ కాలనిలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సహకారంతో గత మున్సిపల్ ఎన్నికల్లో తమ అమ్మ తిరుపతమ్మ కౌన్సిలర్‌గా గెలిచిందన్నారు. అప్పట్లో తాను ప్రజలకు అందుబాటులో ఉండి ఇప్పటివరకు 63 మందికి బిసి బంద్ సహాయం ఇప్పించడం జరిగింది. అన్ని కులాలకు సంబంధించి స్మశాన వాటికలకు మౌళిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. రూ. 60 లక్షలతో సిసి రోడ్లు వేయించాను. ఆదునిక అంగులతో వార్డుని అభివృద్ధి చేస్తా. మల్టిపర్పస్ కమ్యూనిటీ హాల్ నిర్మిస్తా అని వాగ్దానం చేశారు.

## జోరుగా సాగుతున్న గ్రామీణ ఉపాధి హామీ పథకం

### - పన్నులను పరివేక్షణ చేస్తున్న ఏపీఓ ధనుంజయ్ రాజ్



**చిన్నంబావి / సూర్య మేజర్‌న్యూస్:** చిన్నంబావి మండల పరిధిలోని పెద్దదగడ గ్రామంలో జోరుగా కొనసాగుతున్న ఉపాధి హామీ పనులు. ఈ పనులను సోమవారం నుంచి ప్రారంభించడం జరిగింది. గ్రామంలో పీటర్ ఛానల్ కాలువలో పూడికతీత పనులు ప్రారంభించడం జరిగింది. ఈ పనులను ఏపీఓ ధనుంజయ్ రాజ్ దగ్గరుండి పర్యవేక్షణ చేయడం జరిగింది. ఏపీవో ధనుంజయ్ రాజు మాట్లాడుతూ కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కొలతల ప్రకారం పనులు చేయాలని సమయానికి పనికి రావాలని కూలీలకు తెలియజేయడం జరిగింది. గ్రామంలోని ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పనిని సద్వినియోగం చేసుకోవాలని కూలీలకు తెలియజేశారు. అనంతరం కూలీల దగ్గర ఉన్న హాజరు మాస్టర్ను తనిఖీ చేసి కూలీల హాజరు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీవో ధనుంజయ్ రాజ్, టెక్నికల్ అసిస్టెంట్ సురేష్, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## అల్లంపూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో త్రిముఖ పోటీ

### - గెలుపు బాటలో బిఆర్ఎస్. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నిక



**సూర్య ఉండవెల్లి న్యూస్ :** అలంపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ బి ఆర్ఎస్ బిజెపి అభ్యర్థులు త్రిముఖ పోటీ రంగంలో నిలిచారు. తమ అభ్యర్థులను గెలిపించుకోవడానికి బిఆర్ఎస్. కాంగ్రెస్.బిజెపి అభ్యర్థులు ప్రచారంలో నిమగ్నమయ్యారు. మంగళవారం అధికారులు పోటీ అభ్యర్థులను వెల్లడించారు. బి ఆర్ఎస్ నుంచి పదో వార్డ్ కౌన్సిలర్ గా విక్రమును ఏకగ్రీవంగా ఎంపికైనట్లు అధికారులు వెల్లడించారు. అలంపూర్ మున్సిపాలిటీ పది వార్డు కౌన్సిలర్లకు 39 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు అధికారుల ద్వారా వెల్లడైంది. పోటీరంగంలో ఒకటి నుంచి తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్లు అభ్యర్థులు పొటాపొ టీ గా పోటీలో నిలబడ్డారు. నువ్వా నేనా అన్నట్టుగా అభ్యర్థులు తమ గెలుపు కోసం ప్రచారాన్ని ముమ్మరంగా సాగిస్తున్నారు. బి ఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి నుంచి అభ్యర్థులను గెలిపించుకోవడానికి విశ్వ ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. బిఆర్ఎస్ నుంచి ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డి. ఎమ్మెల్యే విజయుడు. పార్టీ సీనియర్ నాయకులు నారాయణరెడ్డి సుదర్శన్ గౌడ్. వెంకట్రామయ్య సెట్టి జయ రాములు శంకర్ రెడ్డి. తమ అభ్యర్థులు గెలుపు కోసం ఓటర్లను ఆకర్షించుకొని ప్రచారం చేసేందుకు సిద్ధమవుతున్నారు. కాంగ్రెస్ నుంచి అల్లంపూర్ మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థిగా ఇస్మాయిల్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ 9 మంది వార్డు కౌన్సిలర్లతో ప్రచారం చేయడానికి సర్వం సిద్ధమైంది. ఏదేమైనా కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ మధ్య ముఖ్యమైన వ్యక్తులు కౌన్సిలర్ గెలిపించుకోవడానికి ఓటర్లను బతిమాలుకుంటూ ప్రయత్నాలు చేస్తున్నారు. అల్లంపూర్ మున్సిపాలిటీ గెలుపు గుర్రాలు ఎవరనేది ఈనెల 11 తర్వాత తెలుస్తుంది. ఏదేమైనా అల్లంపూర్ మున్సిపాలిటీ చైర్మన్ గిరి పదవి కాంగ్రెస్ బి ఆర్ఎస్ అన్నట్లుగా ఉంది. ఎవరికి చైర్మన్ పదవి వరుస్తదో వేచి చూడాల్సిందే.

## పేదలకు సహాయం చేయడమే నా మార్గం

### - 38వ వార్డు బిజెపి అభ్యర్థి యాదయ్య





**మహబూబ్‌నగర్ బ్యూరో, సూర్య న్యూస్ :** మహబూబ్‌నగర్ మున్సిపాలిటి కార్పోరేషన్‌లో 38వ వార్డు బిజెపి అభ్యర్థి గా పోటీ చేస్తున్న యాదయ్య ఎన్నికల ప్రచారం నిర్వహిస్తు న్నారు. సింహగిరి, కొత్త గంజ్, కొత్త చెరువు రోడ్ ప్రాంతాలలో తిరుగుతు ఓట్లు అడుగుతున్నారు. పేదలకు సహాయం చేయడమే తన మార్గం అని పేర్కొన్నారు. సొంత ఖర్చులతో వార్డులో హైమాక్స్ లైట్లు వేయించడం జరిగిందన్నారు. అదేవిధంగా తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని 11 మంచినీటి బోర్లు వేయించడం జరిగిందన్నారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా అడిగినవారందరికి కాదనకుండా సొంత డబ్బు 15 లక్షలు ఖర్చుపెట్టి వినాయక విగ్రహాలను ఇప్పించడం జరిగిందన్నారు. ఇప్పుడు కార్పోరేటర్‌గా గెలిస్తే మరింత అభివృద్ధి చేస్తానన్నారు.

## వార్డు అభివృద్ధికి కాంగ్రెస్‌తోనే సాధ్యం

### 15వ వార్డు అభ్యర్థి గోరంట్ల సులోచనమ్మ





**ఐజ సూర్య న్యూస్ :** 15వ వార్డు సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని ఆ పార్టీ బలపరిచిన అభ్యర్థి గోరంట్ల సులోచనమ్మ ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె ఎస్సీ కాలనీ మరియు 15వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్తూ హస్తం గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా తాను నిరంతరం శ్రమిస్తానని ఈ సందర్భంగా సులోచనమ్మ హామీ ఇచ్చారు. అలాగే సులోచనమ్మ గతంలో మహిళల అభివృద్ధికై అనేక కార్యక్రమాలు చేపట్టారు అందులో భాగంగా గుడ్ ఫ్రైడే సందర్భంగా మహిళా ఆట పోటీలు ఇలా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువకులు, వార్డు పెద్దలు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అభివృద్ధి పనుల సాధన కోసం కాంగ్రెస్ హస్తం గుర్తుకే ఓటు వేయాలని వారు ప్రజలను కోరారు.

## బండమీది పల్లిమరో బంజారహిల్స్‌గా మారుస్తా

### - కాంగ్రెస్ 11వ వార్డు అభ్యర్థి యం. సురేందర్‌రెడ్డి



**మహబూబ్‌నగర్ బ్యూరో, సూర్య న్యూస్:** మున్సిపాల్ కార్పోరేషన్ పదవిలోని 11వ వార్డు బండమీదిపల్లి నుండి పోటీ చేస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు మారెపల్లి సురేందర్‌రెడ్డి విసృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. బండమీదిపల్లి, గొల్లబండ తాండ, రాజీవ్ గృహకల్ప, శ్రీలంక, పాలిటెక్నిక్ కళాశాల, బుడగ జంగాల కాలనిలలో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పుట్టి పెరిగిన బండమీదిపల్లి ప్రాంతం నుండి పోటీ చేయడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఇక్కడ నుండి గెలిస్తే బండమీది పల్లిని మరో బంజారహిల్స్‌గా తీర్చుదిద్దుతానని హామీ ఇచ్చారు. అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలు ఉన్నాయి అన్నారు. డ్రైనేజి నిర్మాణం, సిసి రోడ్లు, వీధి లైట్లు ఏర్పాటు చేయడంతో పాటు అర్హులైన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇంటి స్థలాలు, ఇండ్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో అభివృద్ధి చేస్తానాని అన్నారు.

## జూనియర్ అటవీ అధికారుల సంఘం డైరీ ఆవిష్కరించిన డిఎఫ్ఓ రేవంత్ చంద్ర



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచంపేట అటవీ శాఖ కార్యాలయంలో జూనియర్ అటవీ అధికారుల సంఘం జిల్లా (టీజెఫ్ఓ ) ఆధ్వర్యంలో ముద్రించిన నూతన డైరీని మంగళవారం జిల్లా అటవీ అధికారి శ్రీ రేవంత్ చంద్ర ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ శాఖలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అటవీ అధికారుల సేవలు అటవీ సంరక్షణ, వన్యప్రాణుల పరిరక్షణలో ఎంతో కీలకమని పేర్కొన్నారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిబద్ధత, ప్రజలతో స్నేహపూర్వక వ్యవహారం అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అటవీ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు రవి కుమార్ మాట్లాడుతూ, అటవీ శాఖ అధికారుల మధ్య సమన్వయం పెంచేందుకు, విధి నిర్వహణలో ఉపయోగపడే సమాచారం అందించేందుకు ఈ డైరీని రూపొందించామని తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. ఈ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు ఈశ్వర్, సుబ్బర్, మాక్దుమ్, మరియు అటవీ అసోసియేషన్ సభ్యులు యండి ముజీబ్ ఘోరి, తేజశ్రీ, రాంబాబు, వల్య నాయక్ హన్మంతు, జూనియర్ అటవీ అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా జిల్లా అటవీ అధికారికి సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాజోలి మండలానికి ఇంటర్ మరియు డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని వినతి పత్రం



**రాజోలి సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా రాజోలి మండల కేంద్రంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆ పై చదువులకు వెళ్ళాలంటే అది ఒక అందని ద్రాక్ష అయింది ఎందుకంటె 10వ తరగతి తర్వాత చదవడానికి మండల కేంద్రంలో ఇంటర్ మరియు డిగ్రీ కళాశాలలు లేవి ప్రతి సంవత్సరం 650మంది విద్యార్థులు 10వ తరగతి చదువుకుని బయటకు వస్తున్నారు కానీ ఆ తరువాత చదువులకు పదుల సంఖ్యలో బయటి ఊర్లకు (కర్నూలు హైద్రాబాద్.వనపర్తి )వెళ్లి చదువుతున్నారు మరి మిగిలిన వారంతా తమ తల్లితండ్రులతో కలిసి కొంతమంది పొలం పనులకు మరియు మేకానిక్లు. చేనేత కార్మికులుగా మారిపోతున్నారు మండల కేంద్రంలో ప్రభుత్వ కాలేజీ ఉంటే వీరంతా చదువుకునే అవకాశం ఎంతైనా ఉంటుందని రాజోలి మండల ప్రజలు కోరుతున్నారు ఈ సందర్భంగా కాలేజీ కొరకు 2సంవత్సరాలనుండి వినతి పత్రాలు అందిస్తూ పోరాటాలు జరుపుతూ ఉన్న ఈ క్రమంలో కాలేజీ మంజూరు చేయాలని యోగితా రాణా ఐఎఎస్ని (సెక్రెటరీ టూ గవర్నమెంట్) తెలంగాణ సెక్రటేరియట్లో కలిసి రాజోలి మండలానికి కళాశాల మంజూరు చేయమని కోరుతూ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి. ఈశ్వరయ్యఎం. గోవర్ధన్ రెడ్డి తిమ్మరెడ్డి (ముండ్లడిన్నె )మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు టీచింగ్ డైరీ ప్రకారం విద్యాబోధన చేయాలి ఎంఈఓ బషీర్ అహ్మద్



**లింగాల, సూర్య న్యూస్ :** విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగే విధంగా ఉపాధ్యాయులు బోధనోపకరణముల సహకారంతో టీచింగ్ డైరీ ప్రకారం విద్యా బోధన చేయాలని ఎంఈఓ బషీర్ అహ్మద్ అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తకుంటపల్లి, మగ్దుంపూర్ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పాఠశాలకు సంబంధించినటువంటి అన్ని రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ 100% నమోదయ్యే విధంగా చూడాలని మరియు పాఠశాలకు ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటిస్తూ ప్రణాళిక బద్ధంగా విద్యాబోధన చేసినప్పుడే విద్యార్థులు చదువులో రాణించగలరని అన్నారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోండి.. బిల్లులు చెల్లిస్తాంలి

- బిల్లులు చెల్లింపులలో అపోహలు వద్దు
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెరగాలి
- హౌసింగ్ పీడీ వెంకట ఉపేందర్ రెడ్డి



**చిన్న చింతకుంట, సూర్య, న్యూస్ :** మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేస్తే వెంటనే బిల్లులు చెల్లిస్తామని హౌసింగ్ పీడీ వెంకట ఉపేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు నత్త నడకన సాగుతున్నాయని అధికారులు లబ్ధిదారులకు అవగాహన కల్పించి ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. మండలంలో 499 ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడత కింద మంజూరు కాగా వాటిలో 56 ఇండ్ల లబ్ధిదారులు తమకు ఇందిరమ్మ ఇల్లు వద్దు అంటూ దరఖాస్తు చేసుకోగా వాటి స్థానంలో 36 మందికి అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు 50% కొనసాగుతున్నాయన్నారు. ఈ ఇండ్ల నిర్మాణంలో మార్కౌట్, బేస్మెంట్, లెంటల్ లెవెల్, స్లాబ్, ఫినిషింగ్ దశలవారీగా పనులు జరుగుతున్నాయన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను అధికారుల పరిశీలన పూర్తయిన వెంటనే బిల్లులు లబ్ధిదారుని ఖాతాలో జమవుతాయన్నారు. ఇల్లు నిర్మించుకుంటున్న బిల్లుల రావని అపోహలు పెట్టుకోవదని లబ్ధిదారులకు ఆయన సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపుల్లో రాజకీయ వేధింపులు ఉండవని నిజంగా ఇల్లు నిర్మించుకుంటున్న ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వం బిల్లులు చెల్లించేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఎవరైతే ఇందిరమ్మ ఇల్లు మంజూరైన ఇప్పటికీ నిర్మాణ పనులు ప్రారంభించని లబ్ధిదారులకు వద్దకు అధికారులు వెళ్లి వాళ్ళ అభిప్రాయాలను తీసుకోవాలన్నారు. ఎవరైతే మేము ఇల్లు నిర్మించుకోలేము అధికారుల ముందు తెలుపుతే వాటి స్థానంలో ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులను ఎంపిక జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వికసిత్ భారత్ జి రామ్ జి పథకం కింద 90 రోజుల పని గాను రూ. 27వేలు లబ్ధిదారుని ఖాతాలో జమవుతాయని ప్రతి లబ్ధిదారులు జాబ్ కార్డు కలిగి ఉండాలన్నారు.ఎవరైతే జాబ్ కార్డు లేకపోతే సంబంధిత అధికారులను సంప్రదించి జాబ్ కార్డు కై దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేసేందుకు అధికారులు ప్రతి గ్రామంలో పర్యటించి లబ్ధిదారులను కలవాలని ఆయన ఆదేశించారు. ఎదలాపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పుష్పలత, ఎంపీడీవో లక్ష్మీ నరసింహులు, ఏఈ సందీప్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## జూనియర్ అసిస్టెంట్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- పదోన్నతులపై మౌనం ఎందుకు? జూనియర్ అసిస్టెంట్ల మండిపాటు
- జూనియర్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమమే
- డైరెక్టు రిక్రూటెడ్ జూనియర్ అసిస్టెంట్ల సంఘం డిమాండ్



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** రెవెన్యూ శాఖలో విధులు నిర్వహిస్తున్న డైరెక్టు రిక్రూటెడ్ జూనియర్ అసిస్టెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే గుర్తించి పరిష్కరించాలని డైరెక్టు రిక్రూటెడ్ జూనియర్ అసిస్టెంట్ల సంఘం జిల్లా నాయకులు డిమాండ్ చేశారు.మంగళవారం పెద్దకొత్తపల్లిలో రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, డిప్యూటీ తాసిల్దార్ రమేష్ నాయక్ ని కలిసి జూనియర్ అసిస్టెంట్ల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, శాఖలో పని చేస్తున్న జూనియర్ అసిస్టెంట్లు అనేక కాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ప్రధానంగా పదోన్నతుల విషయంలో జూనియర్ అసిస్టెంట్లకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించారు. క్షేత్రస్థాయిలో అధిక పని ఒత్తిడితో విధులు నిర్వహిస్తున్నప్పటికీ, తమ సమస్యలు పెండింగ్లో ఉండటం ఆందోళనకరమని పేర్కొన్నారు. పెండింగ్లో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయమైన పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టు రిక్రూటెడ్ జూనియర్ అసిస్టెంట్ల సంఘం సభ్యులు సుదర్శన్, మల్లేష్, సురేష్, అరుణ్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్ పబ్బతి శ్రీను యాదవ్



**లింగాల సూర్య న్యూస్:** మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి తన దాతృత్వాన్ని చాటుకుని అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచారు రాయవరం సర్పంచ్ పబ్బతి శ్రీను యాదవ్. వివరాలలోకి వెళితే మండల పరిధిలోని రాయవరం గ్రామంలో అనారోగ్యంతో పిట్టల తిరుపతి (37) మృతి చెందారు.విషయం తెలుసుకున్న సర్పంచ్ పబ్బతి శ్రీను యాదవ్ మంగళవారం మృతుని ఇంటివద్దకు వెళ్లి బాధిత కుటుంబానికి పరామర్శిస్తూ మృతుని కుటుంబ సభ్యులకు ఓదార్చారు. ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్న బాధిత కుటుంబానికి 5 వేల రూపాయలు అందించారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పబ్బతి శ్రీను యాదవ్ మాట్లాడుతూ నిరుపేదల కుటుంబంలో ఎవరైనా చనిపోతే ఆ బాధను దిగమింగుతూనే అంత్యక్రియలు, దశదినకర్మ తదితర కార్యక్రమాల ఖర్చులకు డబ్బుల లేక ఆ కుటుంబ సభ్యులు అప్పు కోసం పలుచోట్ల తిరగడం, బాధపడడం తనను కలిచివేసిందని దాంతో గత కొన్ని ఏళ్ల నుండి రాయవరం గ్రామంలో ఎవరైనా నిరుపేద మృతి చెందితే మానవతా దృక్పథంతో బాధిత కుటుంబానికి 5 వేల రూపాయలు అందజేస్తూ వస్తున్నానని వెల్లడించారు. నిరుపేద పిల్లల ఉన్నత చదువుకు చేయూత అందిస్తానని అన్నారు. సంక్షేమ, అభివృద్ధి, సేవా కార్యక్రమాలను ఉధృతం చేసి రాయవరం గ్రామాభివృద్ధికి పాటుపడతారని అన్నారు.గ్రామంలో ఎప్పటినుంచో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూన్న పబ్బతి శ్రీను యాదవ్ ఇటీవల సర్పంచ్ గా బాధ్యతలను చేపట్టిన తర్వాత కూడా తాను ఆనవాయితీని పాటిస్తూ మృతి చెందిన పేద కుటుంబ బాధితులకు 5 వేల రూపాయలు అందజేసే ప్రక్రియ కొనసాగిస్తూ బాధిత కుటుంబానికి అండగా నిలబడడం ఆదర్శనీయమని పలువురు అన్నారు. ఆయన వెంట మాజీ ఉపసర్పంచ్ శివ, వార్డ్ సభ్యులు రాజు నాయక్, గోబ్రియా, మైకాని రాముడు, బాలరాజు,పి శంకర్ తదితరులు ఉన్నారు.

## ఆశా వర్కర్లను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దశరథం నాయక్

- హామీలు అమలు చేయకపోతే పోరాటమే : సీఐటీయూ



**పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్:** ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ఆశావర్కర్లను ఘోరంగా మోసం చేసినది రేవంత్ రెడ్డి సర్కారేనని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దశరథం తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ, సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దకొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ నారాయణస్వామికి సమ్మె నోటీసును అందజేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దశరథం, ఆశా వర్కర్ యూనియన్ జిల్లా కార్యదర్శి కళావతి మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ నూతన ప్రజా ప్రభుత్వం ఎన్నికల ముందు ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం రూ.18,000 అమలు చేస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ మాటను పూర్తిగా మర్చిపోయిందని మండిపడ్డారు. ఇది స్పష్టమైన మోసమని, ఆశా వర్కర్ల శ్రమను ప్రభుత్వం తక్కువగా చూస్తోందని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలనే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అమలు చేస్తోందని, రెండు ప్రభుత్వాల మధ్య ఆశా వర్కర్ల విషయంలో ఏ మాత్రం తేడా లేదని విమర్శించారు. గతంలో ఆశా వర్కర్ల సమ్మెల సమయంలో శిబిరాలకు వచ్చి మద్దతు తెలిపిన కాంగ్రెస్ నాయకులు, అధికారంలోకి వచ్చిన వెంటనే మాట మార్చారని ఆరోపించారు. అదే విధంగా కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కార్మిక హక్కులను కాలరాస్తున్నాయని, వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించకుండా దోపిడీ చేస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఈ సమ్మె నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్ల సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించాలని, లేకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని సీఐటీయూ నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఆశా వర్కర్లు పాల్గొని సమ్మెకు మద్దతు ప్రకటించారు.

## బాలల హక్కుల పరిరక్షణే సమాజ బాధ్యత అవగాహన కార్యక్రమం నిర్వహణ



**మదనాపురం సూర్య న్యూస్:** మదనాపురం మండలం రామన్పాడు గ్రామపంచాయతీ పరిధిలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో బాలల హక్కుల మరియు పరిరక్షణ గురించి ప్రతి నెల మొదటి మంగళవారం సర్పంచ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా సర్పంచ్ ఆఫ్రిన్ బేగం అంజద్ అలీ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలను బడికి పంపించాలని బాలలను పనులకు గాని జీతాలు గాని వెట్టిచాకిరీ చేపించకుండా వారిని మనం బడిలో చేర్పించి ప్రోత్సహించాలని ఎక్కడైనా మనకు మన కమిటీకి తెలిసిన యెడల మనం అక్కడికి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో వారితో వారి యజమానులతో మాట్లాడి బడికి పంపించే విధంగా చేయాలని 18 సంవత్సరాలు లోపు పిల్లలకు పెళ్లిళ్లు చేయరాదని ఈ విధంగా చేసినచో చట్టరీత్య నేరమవుతుందని ఇలాంటి వాటిలోనూ మనం ప్రోత్సహించరాదని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాధా,గ్రామ స్కూల్ హెచ్ఎం జలంధర్‌రెడ్డి, గ్రామపంచాయతీ సెక్రెటరీ రవికుమార్ యాదవ్, రూప, గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అమ్మపూర్‌లో ప్రజాబాట



**నవాబుపేట్ సూర్యన్యూస్:** మండలంలోని అమ్మాపూర్ గ్రామంలో విద్యుత్ శాఖ అధికారులు మంగళవారం ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామ సర్పంచ్ రవణీల సుమన్ ఆధ్వర్యంలో గ్రామ విద్యుత్ సమస్యలపై అధికారులు గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్ఈ భీమా నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు ప్రవేశపెట్టిన ప్రజా బాటలో భాగంగా ప్రతి మంగళ, గురు, శనివారాలలో తమ విద్యుత్ సిబ్బంది గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి పాత వైర్లు,పలు వంగిన స్తంభాలను, ట్రాన్స్‌ఫార్మర్ల భద్రతను తనిఖీ చేస్తూ పరిశీలించి,అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించడం దీని ముఖ్య ఉద్దేశమని. గ్రామాలలో ఏమైనా విద్యుత్ సమస్యలు ఉంటే ప్రజలు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ చంద్రమౌళి,ఏడిఈ నవీన్ కుమార్,ఏఈ సంతోష్, మాజీ సర్పంచ్ అంతయ్య, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జెండా ఆవిష్కరణకు స్థలం కేటాయించండి



**గోపాలపేట సూర్య:** గోపాలపేట మండల కేంద్రంలో సేవాలాల్ జెండా ఆవిష్కరణ కోసం స్థలాన్ని కేటాయించాలని ఎంపీడీవో డాక్టర్ ఆయేష్ అంజు మ్ కు గిరిజనులు వినతి పత్రాన్ని అందజేశారు గిరిజనుల ఆదేధ్యదేవం అయిన సేవాలా ల్ మహారాజ్ జయంతి పురస్క రించుకుని జెండా ఆవిష్కరణ పండుగ జరుపుకొనుటకు బస్టాండ్ ఆవరణలో స్థలం కేటాయించాలని కోరారు ఈ కార్యక్రమంలో నాను నాయక్ కాశీ నాయక్ జాంప్లా నాయక్ ఆమ్రు నాయక్ జగపతిబాబు నరేష్ నాయక్ శంకర్ నాయక్ రాందాస్ నాయక్ సురేష్ నాయక్ తిరుపతి నాయక్ తదితరులున్నారు.

## అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి



**ధరూరు సూర్యన్యూస్:** మండలపరిధిలోని గుడ్డెందొడ్డి గ్రామంలో అనుమానస్పద స్థితిలో యువకుడి మృతి చెందాడు సుధాకర్ (25) అనే యువకుడిని సోమవారం అర్ధరాత్రి సమయంలో హత్య చేసినట్లు కుటుంబ సభ్యుల ఆరోపణ. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గద్వాల ఏరియా ఆసుపత్రికి తరలింపు.పోలీసులకు ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు మృతుడికి 3 సంవత్సరాల క్రితం వివాహం కాగా ప్రస్తుతం భార్య కొడుకు,కూతురు ఉన్నట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఇసుక టిప్పర్ పట్టివేత



**కృష్ణ సూర్య న్యూస్ :** రాయచూర్ నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ ను సోమవారం రాత్రి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై నవీద్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని హిందూపూర్ 150 జాతీయ రహదారి మీదుగా సోమవారం రాత్రి టీఎస్ 12యుఈ 4281 నెంబర్ గల టిప్పర్ అనుమానాస్పదంగా ప్రయాణిస్తుండగా పోలీసులు ఆపి తనిఖీ చేశారు. ఇసుక లోడుతో ఉండగా డ్రైవర్ మహేష్ ను అనుమతి పత్రాలు అడగగా ఎలాంటి పర్మిషన్ పత్రాలు చూపించకపోవడంపై మన్వి నుంచి బీదర్ కు ఇసుకను తరలిస్తున్నట్లు తెలిపారు. ఆనంతరం ఇసుక టిప్పర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి టిప్పర్ యాజమాని నాగనాథ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవీద్ తెలిపారు. ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే చట్ట పరంగా చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## చెక్‌పోస్ట్ తనిఖీలలో 7 కేజీల వెండి ఆభరణాలు స్వాధీనం : సిఐ శివ శంకర్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** మున్సిపల్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు నారాయణపేట పట్టణంలోని ఎర్రమన్ను గుట్ట వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌లో ఎఫ్ఎస్‌టీ (ఖీూ) టీమ్, పోలీసులు సంయుక్తంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్‌కు చెందిన ప్రసాద్ అనే వ్యక్తి యద్గిరి నుంచి సికింద్రాబాద్‌కు తరలిస్తున్న సుమారు 7 కేజీల వెండి ఆభరణాలను అధికారులు గుర్తించారు. వెండి ఆభరణాలకు సంబంధించిన తగు ఆధారాలు చూపించాలని కోరగా, సంబంధిత వ్యక్తి సరైన పత్రాలు సమర్పించలేకపోవడంతో వాటిని స్వాధీనం చేసుకొని ఎఫ్ఎస్‌టీ టీమ్‌కు అప్పగించడం జరిగింది. ఈ తనిఖీల్లో నారాయణపేట పట్టణానికి చెందిన యాదయ్య మరియు రూరల్ కానిస్టేబుల్ ఆనంద్ గౌడ్‌లు, ఎస్ఐ వెంకటేశ్వర్లు మరియు సిఐ శివ శంకర్ ల ఆధ్వర్యంలో పాల్గొని వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన వెండి ఆభరణాలను రాత్రి 12:00 గంటల సమయంలో గ్రీవియన్స్ కమిటీకి అప్పగించడం జరిగింది అని అధికారులు తెలిపారు.

## అన్నదానానికి విరాళం అందజేసిన రిటైర్డ్ విద్యుత్ ఉద్యోగి



**ఇటిక్యాల సూర్యా న్యూస్:** నడిగడ్డ భక్తుల ఇలవేల్పు బీచుపల్లి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో బ్రాహ్మణ అన్నదాన సత్రానికి రిటైర్డు విద్యుత్ ఉద్యోగి కేఎస్‌సిబోస్ రూ.1,50,116.00 విరాళం అందజేశారు. కీర్తిశేషులు కోనాపూర్ డాక్టర్ అడవిరావ్ స్మారకంగా అన్నదాన సత్రానికి విరాళం అందజేసినట్లు తెలిపారు. బీచుపల్లి లో ఏర్పాటు చేసిన బ్రాహ్మణ అన్నదాన సత్రానికి వ్యవస్థాపక సభ్యులుగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో కేఎస్సి బోస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**వంగూరు సూర్య న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన బర్ల రాములు అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందాడు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మండల వాల్మీకి కులస్తులు మంగళవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి 20 వేలు అదేవిధంగా వంగూరు మాజీ సర్పంచ్ వేనేపల్లి గణేష్ రావు అక్కి ఎల్లాగౌడ్ పరామర్శించి 10 వేలు మొత్తం 30 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు. పరామర్శించిన వారిలో మండల వాల్మీకి సంఘం అధ్యక్షులు పర్వతాలు రమేష్ మల్లేష్ వెంకటస్వామి మురళి అర్జున్ జగన్ రాము విష్ణు లక్ష్మీనారాయణ శ్రీను సురేష్ మల్లేష్ గ్రామ ఉప సర్పంచ్ బండపల్లి భాస్కర్ వార్డు సభ్యులు సుమన్ అక్కి మురళి శివకుమార్ మురళి రమేష్ కృష్ణ రాఘవేందర్ అరవింద్ లు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి ప్రతిభా పాటవ పోటీలలో మొదటి బహుమతి సాధించిన విశిష్ట నోబుల్ విద్యార్థిని యుక్త శ్రీ



**ధరూర్ సూర్య న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లాలో ఈనాడు యాజమాన్యం నిర్వహించిన జిల్లా స్థాయి ఈనాడు ప్రతిభా పాటవ పోటీలలో భాగంగా "నేటి యువతపై సోషల్ మీడియా ప్రభావం" అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుండి దాదాపుగా 70 పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొనగా విశిష్ట నోబుల్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ధరూరు మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి కుమార్తె జె. యుక్తశ్రీ తన వాక్చాతుర్యంతో అద్భుత ప్రదర్శన కనబరిచి మొదటి బహుమతి సాధించి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఈనాడు యాజమాన్య అధికారి శ్రీనివాసరావు మరియు ఇంటర్ పరీక్షల విభాగ ప్రత్యేక అధికారిని శ్రీమతి కౌసర్ జహార్ చేతుల మీదుగా మొదటి బహుమతి మరియు ప్రశంసా పత్రాన్ని అందుకోవడం జరిగింది. ఇంతటి అద్భుత ప్రదర్శన కనబరచిన విద్యార్థి జె.యుక్తశ్రీ ను నోబుల్ పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, శ్యామల, వైస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి ,ఏ ఓ జయ, మరియు ధరూరు మండలకి చెందిన పలువురు ప్రముఖులు అభినందించారు. భవిష్యత్తులో కూడా మరెన్నో బహుమతులు గెలుచుకొని పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన సర్పంచ్ చిట్టెమ్మ గోపాల్



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం కేంద్రంలోని మంగళవారం కుమ్మరి పుల్లన్న అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మల్దకల్ సర్పంచ్ చిట్టెమ్మ గోపాల్ కుమ్మరి పుల్లన్న పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని ఓదార్చి పరామర్శించారు. వీరి వెంట 6 వార్డు జే ఆనందు, శీను, బాలు, అమృత్, నాగప్ప, కృష్ణమూర్తి, బుస్కరాజ్, ఏసేపు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన ఎంపీడీవో



**వంగూరు సూర్యన్యూస్:** మండలంలోని కొండారెడ్డిపల్లి పోల్కంపల్లి రంగాపూర్ దిండి చింతపల్లి గ్రామాల లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను మంగళవారం ఎంపీడీవో బ్రహ్మచారి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఆయన పలు సూచనలు ఇవ్వడం జరిగింది. దీంతోపాటు గ్రామాలలో మిషన్ భగీరథ పథకం ద్వారా తాగునీటి సరఫరా గురించి సంబంధిత అధికారులను అడిగితెలుసుకున్నారు. అనంతరం నర్సరీలను సందర్శించి పనులను పరిశీలించి పలు సూచనలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ మేఘనాథ్ ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ సూర్య సర్పంచులు వెంకటయ్య అంకు నారమ్మ పంచాయతీ కార్యదర్శులు కిషన్ సుధ శ్రీను ప్రదీప్ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొనడం జరిగింది.

## ఆలయ అర్చకుడు మృతి



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో ఆది హనుమాన్ ఆలయ పూజారి చంద్రశేఖర్ మృతి చెందాడు. కొన్ని సంవత్సరాల నుంచి ఆలయంలో నిత్యం అర్చకులుగా ఉంటూ ఆలయ అభివృద్ధికి సహకరించాడు. గ్రామ ప్రజలు పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

## 310 మంది రక్తదానం



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మాజీ మంత్రి,జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మారెడ్డి జన్మదినాని పురస్కరించుకొని,జడ్చర్లలో ప్రేమ్ రంగా గార్డెన్ లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 310మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు రక్తదానం చేయడం జరిగిందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాడెమోని నర్సింలు,మాజీ జెడ్పిటిసి రవీందర్ రెడ్డిలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం అనేది ఇతరులు ఆపదలో ఉన్నప్పుడు వాళ్ల ప్రాణాలను రక్షించే అత్యంత విలువైన కార్యక్రమమని,22సంవత్సరాలుగా మాజీ మంత్రి లక్ష్మారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారని,మంగళవారం జడ్చర్లలో నిర్వహించిన రక్తదాన కార్యక్రమంలో పాల్గొని,విజయవంతం చేసిన మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ప్రత్యేక అభినందనలని వారు అన్నారు.

### వివాహిత అదృశ్యం, పోలీస్ స్టేషన్‌లో భర్త ఫిర్యాదు



**లింగాల, సూర్య న్యూస్:** మండల పరిధిలోని శాయిన్ పేట్ గ్రామానికి చెందిన జర్పాటి నందిని (22) అనే యువతి అదృశ్యమైనట్లు ఆమె భర్త జర్పాటి వినోద్ (28) పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేసినట్లు ఎస్సై వెంకటేష్ గౌడ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం వినోద్, నందిని దంపతుల వివాహం నాలుగేళ్ల క్రితం జరిగింది. వీరికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఈ నెల 30వ తేదీ ఉదయం సుమారు 5.30 గంటల సమయంలో వినోద్ తన పిల్లలతో ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో నందిని ఎవరికీ చెప్పకుండా ఇంటి తలుపు బయట నుంచి గడియ వేసి వెళ్లిపోయిందని ఫిర్యాదులో పేర్కొన్నారు.అనంతరం బంధువుల ఇళ్లలో, తెలిసిన ప్రాంతాల్లో వెతికినా నందిని ఆచూకీ లభించలేదన్నారు. ఈ నేపథ్యంలో బాధితుడు వినోద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి : తహసిల్దార్ కె ,ఎల్లన్న



**చిన్న చింతకుంట, సూర్య,న్యూస్:** విద్యార్థులు విద్య తో పాటు క్రీడల్లో రాణించాలని తహసిల్దార్ ఎల్లన్న తెలిపారు. మంగళవారం కురుమూర్తి గ్రామంలో సీఎం కప్ మండల స్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికి తీసేందుకు సీఎం కప్ క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలోని బాలబాలికలు క్రీడల్లో రాణించేలా ఇప్పటినుంచే క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. గ్రామీణ క్రీడైన కబడ్డీలో చక్కటి కనబరిచి మంచి ఫలితాలను సాధించాలని ఎంపీడీవో లక్ష్మీ నరసింహులు తెలిపారు. ఈ క్రీడలు మానసికల్లాసాన్ని, ఐకమత్యాన్ని చాటుతాయని ఎంఈఓ మురళి కృష్ణ తెలిపారు. ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను నియోజకవర్గ స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ పోటీల్లో బాలుర విభాగంలో 9 జట్లు, బాలికల విభాగంలో ఆరు జట్లు పాల్గొన్నాయి. ఈ కబడ్డీ పోటీల్లో చక్కటి ప్రతిభ కనబరిచిన బాలుర విభాగంలో కురుమూర్తి (ప్రథమ స్థానం) వడ్డేమాన్ (ద్వితీయ స్థానం) బాలికల విభాగంలో కేజీబీవీ, సీసీ కుంట (ప్రథమ) వడ్డేమాన్ (ద్వితీయ) స్థానాన్ని సాధించినట్లు కబడ్డీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కథలప్ప, గ్రామ సర్పంచ్ కురుమన్న, ఎస్సై ఓబుల్ రెడ్డి, ఉపసర్పంచ్ వెంకటేష్, వీరాంజనేయ యువజన సంఘం అధ్యక్షులు రాజు నాయుడు, మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్ గౌడ్, పిఈటిలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ స్మైల్ విశేష సేవలకు ప్రశంసాపత్రాలు : ఎస్పీ డి. జానకి







**పాలమూరు సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్--శ×× 2026 కార్యక్రమంలో బాల కార్మికత్వ నిర్మూలన కోసం సమన్వయంతో కృషి చేసిన వివిధ శాఖల సిబ్బందికి ఎస్పీ డి. జానకి మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బాల కార్మికత్వం సమాజానికి ముప్పుగా మారుతున్న తరుణంలో, పిల్లల భవిష్యత్తును కాపాడేందుకు పోలీస్ శాఖతో పాటు ఇతర శాఖలు, సంస్థలు కలిసి పనిచేయడం అత్యంత అవసరమని అన్నారు. ఆపరేషన్ స్మైల్--శ×× కార్యక్రమం విజయవంతం కావడంలో పోలీస్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ , లేబర్ సిబ్బంది, డిసిపియు సిబ్బంది, ఎన్జీవోలు, ఆశ్ర సిబ్బంది సమిష్టిగా బృందాలుగా ఏర్పడి చురుకుగా పనిచేశారని ప్రశంసించారు.కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్బీ. రత్నం, వుమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సీ డబ్లు సీ చర్మెన్ నయీముద్దీన్, ఆపరేషన్ స్మైల్-శ×× సబ్ ఇన్స్పెక్టర్ రామ్ లాల్, లేబర్ అధికారి అల్తాఫ్, ఆశ్ర సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి రాజీనామా



**కోస్గి సూర్య న్యూస్:** కాంగ్రెస్ పార్ట్ సీనియర్ నాయకులు ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మహాదేవ్ కాలేకర్ కాగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. మంగళవారం నాడు ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతో 30 ఏళ్ళ అనుబంధానికి వీడ్కోలు పలుకుతున్నట్లు ఆయన తెలిపారు. కోస్గి మున్సిపాలిటీ ఎన్నికల్లో తనకుటుంబ సభ్యులకు 6వవార్డు నుండి టికెట్ ఆశించి భంగపడ్డ ఆయన మంగళవారం సాయంత్రం పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడు గా తన అభిప్రాయాలను స్థానిక సంస్థల ఎన్నికల్లో తీసుకోకపోవడం బాధకు గురిచేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడం బాధకారమే అయిన తప్పడంలేదని,విలువలేని చోట మనుగడ కష్టమని అందుకే కుటుంబ సభ్యులతో మాట్లాడి రాజీనామా నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఆవేదనతో తెలిపారు.

### రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారుల బృందం క్షేత్రస్థాయిలో పరిశీలిన: మరికల్ సీఐ భగవంత్ రెడ్డి



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండల పరిధిలోని జాతీయ రహదారి 167 పై రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా పోలీసు అధికారులు ప్రధాన రోడ్ల పై క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలనలు నిర్వహించినట్లు మరికల్ సిఐ భగవంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మరికల్ సిఐ భగవంత్ రెడ్డి, ఎస్సై రాము అభిలాష్, నేషనల్ హైవే అథారిటీ నాగవర్ధన్ అధికారుల బృందం జాతీయ రహదారి 167 పై రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తున్న బ్లాక్ స్పాట్స్ నీ కొన్ని గుర్తించడం జరిగిందని తీలేరు గేటు, సిసీ కుంట రోడ్డు, పసుపుల రోడ్డు, శ్రీవాణి స్కూలు వద్ద ఉన్నాయని మరియు యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాలను ఆయా ప్రాంతాల్లో ప్రమాదాలకు గల కారణాలను సమీక్షించినట్లు తెలిపారు. ముఖ్యంగా ఓవర్ స్పీడింగ్, ట్రాఫిక్ నియమాల ఉల్లంఘన, రోడ్డు వెడల్పు లోపం, స్పీడ్ బ్రేకర్ల లేమి, మలుపుల వద్ద, సరైన సైన్ బోర్డులు లేకపోవడం, టౌన్ లలో రోడ్డు పై వాహనాల పార్కింగ్ వంటి అంశాలపై అధికారుల దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. ఈ పరిశీలనలో గుర్తించిన సమస్యలను త్వరలో నిర్వహించే రోడ్ సేఫ్టీ మీటింగ్లో చర్చించి, సంబంధిత శాఖల సమన్వయంతో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని సీఐ స్పష్టం చేశారు. అవసరమైన చోట్ల స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం, రోడ్డు మరమ్మతులు, ట్రాఫిక్ సూచిక బోర్డుల ఏర్పాటు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వంటి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం చేయాలని, ఓవర్ స్పీడ్ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతోనే రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించవచ్చని అని తెలిపారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ సెంటర్‌ను పరిశీలన



**కోస్గి సూర్య న్యూస్:** కోస్గి మున్సిపాలిటీలో ఎన్నికలు ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించాలనే ఉద్దేశంతో కోస్గి సీఐ సైదులు, ఎస్సై బాలరాజు లు కోస్గి మున్సిపాలిటీ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు మరియు కౌంటింగ్ సెంటర్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.మంగళవారం జిల్లా ఎస్పీ వినీత్ అదేశాల మేరకు కోస్గి మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 07 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని గుర్తించి, ఆయా కేంద్రాలలో భద్రతా ఏర్పాట్లు, ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్సుల భద్రత, కౌంటింగ్ సెంటర్ వద్ద చేపట్టాల్సిన బందోబస్తు ఏర్పాట్లను సవివరంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల రోజు చేపట్టాల్సిన బందోబస్తు ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాల వద్ద ఉన్న భద్రతా పరిస్థితులు, మౌలిక సదుపాయాలు, పోలింగ్ సిబ్బంది మరియు ఓటర్లకు కల్పించాల్సిన సౌకర్యాలు తదితర అంశాలపై పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని కోస్గి సీఐ సైదులు అధికారులకు సూచనలు చేశారు. అదే విధంగా ఎన్నికల అనంతరం కౌంటింగ్ సెంటర్ వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగించాలని, ఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని ముందస్తు భద్రతా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు ఎలాంటి భయం లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.

## అక్రమ కేసులకు భయపడం



**మాగనూర్ సూర్యన్యూస్:** బీఆర్ఎస్ పార్టీ నాయకులపై పోలీసులు అక్రమంగా కేసులు పడుతే బయపడమని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లారెడ్డి ఖండించారు. ఈ సందర్భంగా మంగళవారం మండలంలో కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు సీటు విచారణ పేరుతోమాజీ ముఖ్యమంత్రి కు నోటుసులు ఇవ్వడం , ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు టై రోడ్డు చౌరస్తాలో ఆదివారం శాంతియుతంగా ధర్నా కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని పోలీసులే రెచ్చగొట్టి ఉద్రికతంగా మార్చి మళ్లీ నాయకులపై కేసులు పెట్టడం హేయమైన చర్య అన్నారు. బీరస్ నాయకులు ప్రజాస్వామ్య బద్ధంగా ఆందోళన కార్యక్రమాలు చేసిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి తో పాటు ఇతర నాయకులపై ఇలా కేసులు పెట్టడం సరైనది కాదని వెంటనే పెట్టిన కేసులను ఎత్తివేయలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ వెంకటరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పూల రాము,డిజీల్ సాబెన్న, అశోక్ గౌడ్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎంపిడిఒ కార్యాలయముందు ధర్నా.



**వంగూరు సూర్య న్యూస్ :** వి బి జి రాం జి గా పెరుమార్చిన కొత్త చట్టాన్ని రద్దు చేసి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని కోరుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీడీవో కార్యలయం ముందు ధర్నా చేపట్టడం జరిగింది. ఈ ధర్నా సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు మండల కార్యదర్శి బి బాలస్వామి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇటీవల మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఏకపక్షంగా పార్లమెంటులో ప్రతిపక్షాలతో చర్చించకుండా వి బి జి రాం జీ గా పేరు మార్చిన కొత్త చట్టాన్ని రద్దుచేసి జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జి గోవర్ధన్ వెంకటయ్య మల్లయ్య సైదులు తిరుపతయ్య పాల్గొన్నారు.

## దళితుల స్మశాన వాటిక ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

### - డీఎస్పీ వెంకటేశ్వర్లుకు దళిత సంఘాల జేపీసీ వినతి



**పాలమూరు సూర్య న్యూస్:** మహబూబ్ నగర్ నడిబొడ్డులో పాత ఎంవీఎస్ కళాశాల వెనకాల ఉన్న దళితుల మరిటోలి గుండ్ల స్మశాన వాటిక ను ఆక్రమించిన ఖాదీ అండ్ గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి ట్రస్ట్ పై చర్యలు తీసుకోవాలని, పాతిన బోర్డు తొలగించాలని దళిత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో డీఎస్పీ వెంకటేశ్వర్లకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల జేపీసీ ప్రతినిధులు జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు కంచి లక్ష్మణ్,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు, (ఆర్ ఆర్) ఎల్ రమేష్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎం. కురుమయ్య మాట్లాడుతూ75 ఏళ్లుగా అంబేద్కర్ నగర్,జడ్జీవన్ నగర్ న్యూటన్ కు చెందిన దళితులు చనిపోతే సర్వేనెంబర్ 49 లో బొందలు పెడుతున్నారని పక్కనే ఉన్న మరియు గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి ట్రస్ట్ వారు,తమదని బోర్డు పాతి ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. బోర్డు పాతిన స్థలంలో పది సంవత్సరాల క్రితం షెడ్డు నిర్మిస్తే, అది ఎఫ్ టి ఎల్ ఉందని అప్పటి మున్సిపల్ కమిషనర్ తొలగించారని వివరించారు.ప్రస్తుతం తిరిగి అదే స్థలంలో బోర్డు పాతి షెడ్డు నిర్మించి, కిరాయిలకు ఇచ్చి లాభాలు పొందాలని చూస్తున్నారని వివరించారు. నెలకు 5 లక్షలు కిరాయిని ఖాదీ బోర్డు వాళ్లు పొందుతున్నారని తెలిపారు.తక్షణమే దళితుల స్మశాన వాటికను ఆక్రమించిన వారిపై చట్టపరమైన తీసుకోవాలని, కోరారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎమ్మార్వో చంద్రశేఖర్, రిటైర్డ్ ఎంఈఓ పెద్ద హనుమంతు, ఏరియా పెద్దలు, రాజారత్నం, నారాయణ, శంకర్, చంద్రకాంత్ పాల్గొన్నారు.

# జాతీయ ఉపాధిహామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి

### - అప్పాయి పల్లి సర్పంచ్ విజయ కృష్ణ - విబిజీ రామ్ జీ బిల్లు రద్దు చేయాలని ఉపాధి కూలీలు ధర్నా



**లింగాల, సూర్యన్యూస్:** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకం చట్టంలో మార్పు తీసుకొని వచ్చి విబి జీ రామ్ జీ పేరుతో పేదల కడుపు కొడుతుందని, ఉపాధి పథకంలో సవరణలు చేయడం మానుకొని ఎంజిఎన్ఆర్ఇజిఎస్ యధావిధిగా అమలు చేయాలని అప్పాయి పల్లి సర్పంచ్ విజయకృష్ణ డిమాండ్ చేశారు. మంగళ వారం డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు అప్పాయిపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలతో కలిసి విజి రామ్ జి కు వ్యతిరేకంగా ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సర్పంచ్ విజయకృష్ణ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని మార్చాలని కుట్ర చేస్తున్నాదని ఆమె ఆరోపించారు. గ్రామీణ పేదలకు, కూలీలకు జీవనాధారంగా నిలిచిన జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చినది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా కోట్లాది కుటుంబాలకు ఉపాధి కల్పించిన ఈ పథకానికి పేరు మార్పు చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. పథకం పేరు మార్పు కంటే, కూలీలకు సమయానికి కూలి చెల్లింపులు, పని దినాల సంఖ్య పెంపు, పెండింగ్ బిల్లుల విడుదల వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. గతంలో కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీలకు రు. 90 ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం రు.10 చెల్లించేదని ఈ సవరణ ద్వారా కేంద్రం 60 శాతం చెల్లిస్తే రాష్ట్ర ప్రభుత్వాలు 40 శాతం ఉపాధి హామీకి డబ్బులు చెల్లించాల్సి వస్తుందని తెలిపారు. కావున ఈ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్రతో చేస్తుందని ఆరోపించారు. జాతీయ ఉపాధి హామీ ద్వారా కూలీల గ్రామంలో 150 రోజుల పని కల్పించాలని అన్నారు. అలాగే రోజువారి వేతనం 350 కి పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మొగిలి నిరంజన్, గంజి భాస్కర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాహిత్యంలో అగ్రశ్రేణి విశ్వకవి బోయి భీమన్న

### - ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ పురుషోత్తం



**పాలమూరు సూర్య న్యూస్:** సాహిత్య రంగంలో అగ్రశ్రేణి విశ్వ కవి బోయి భీమన్న అని ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఇటిక్యాల పురుషోత్తం అన్నారు.ఎం.వి.ఎస్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న " పద్మభూషణ్ డాక్టర్ బోయి భీమన్న సాహిత్యంలో విభిన్న కోణాలు " అనే అంశంపై రెండు రోజులపాటు జరగనున్న అంతర్జాతీయ సదస్సును మంగళవారం ఆయన ముఖ్యఅతిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రసమర్పకులు చెప్పిన అంశాలను గుర్తు పెట్టుకుని ఆచరించాలని విద్యార్థులకు సూచించారు. నిరంతరం కష్టపడి చదివితేనే జీవితంలో రాణిస్తారన్నారని తెలిపారు. విశిష్ట అతిథి గా హాజరైన సురవరం ప్రతాపరెడ్డి ఉపకులపతి ఆచార్య వెల్దండ నిత్యానందరావు మాట్లాడుతూ బోయి భీమన్న రచనలు నేటికీ సమకాలీనతను ప్రతిబింబిస్తాయన్నారు. పాఠశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయం స్థాయి వరకు భీమన్న రచనలు ఉన్నాయన్నారు. పీ యూ రిజిస్ట్రార్ ప్రొ. పి. రమేశ్ బాబు మాట్లాడుతూ రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపల్ పద్మావతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో భీమన్న సాహితీ నిధి అధ్యక్షులు డా. బోయి హైమావతి భీమన్న, జర్మనీ, దక్షిణాఫ్రికా నుండి డా. తొట్టెంపూడి గణేష్, రాపోలు సీతారామరాజు అంతర్జాలం ద్వారా పాల్గొన్నారు.అనంతరం సదస్సు సంచికను అతిథులు ఆవిష్కరించారు. డాక్టర్ బోయి భీమన్న సాహిత్య దృష్టి, తాత్విక చింతన, సామాజిక స్పృహ, ఆధునిక తెలుగు సాహిత్యం ప్రభావం వంటి అంశాలపై జాతీయ అంతర్జాతీయ స్థాయిలో వచ్చిన పరిశోధనా పత్రాలు సదస్సులో పత్రసమర్పకులు సమర్పించారు.జిల్లా సాహితీవేత్తలు, పత్ర సమర్పకులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ క్యాలెండర్ ఆవిష్కరణ



**పాలమూరు సూర్య న్యూస్ :** రికగ్నైస్ డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ – 2026 క్యాలెండర్లను మంగళవారం ఆవిష్కరించారు. నారాయణ పేట జిల్లా మఖ్తల్ మండలంలోని జక్లేర్ పాఠశాల ప్రాంగణంలో, రూప్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జి శాంతారెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు చంద్రకళ , క్లష్టర్ రిసోర్స్ పర్సన్ రాష్ట్ర నాయకులు పరిమళ తో కలిసి ఆవిష్కరించారు. శాంతా రెడ్డి మాట్లాడుతూ పండితుల సమస్యలను పరిష్కరించడంలో రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్తు ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. తెలంగాణ ఉద్యోగుల ఉపాధ్యాయుల 30 సంఘాలు కలిగిన తెలంగాణ జాయింట్ యాక్షన్ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు శానమోని నరసింహులు,చైర్మన్ గా ఎన్నికైన చంద్రశేఖర రావులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రూప్ మండల సభ్యులు,కాంప్లెక్స్ ఉపాధ్యాయులు, సోదర ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, రిసోర్స్ పర్సన్ సోమ్ నాథ్,డా. కృష్ణవేణి, ఎన్. శ్రీదేవి, జి. గీత, రత్నమ్మ, విజయలక్ష్మి, రేణుక, స్వప్న , జే. శ్రీనివాసులు, ఇమామ్ సాబ్, వెంకటేశ్ , ఎం. నర్సిములు, జి. రమేశ్, అంజన్న, లక్ష్మణ్, పి. శ్రీనివాసులు, సూర్యచంద్ర, స్వర్ణలత, కవిత మంజులత, అనిత పాల్గొన్నారు.

# మున్సిపల్ పో రులో 102 మంది అభ్యర్థులు

### - కాంగ్రెస్ 24 ,బి ఆర్ ఎస్ 24 ,బీజేపీ 22 ,సిపిఐ 1 సిపిఎం ఒకటి

**నాగర్ కర్నూల్, సూర్య న్యూస్:** మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం మంగళవారం ముగిసింది. నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో 24 వార్డులకు గాను 102 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ ,టిఆర్ఎస్ ,బిజెపి సిపిఐ సిపిఎం, బీఎస్పీ పార్టీలు ఇతర స్వతంత్ర అభ్యర్థులు పోటీలో ఉన్నారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఒకటవ వార్డు తిరుపతయ్య రెండవ వార్డ్ పొడుగు శ్రీనివాసులు మూడు సువర్ణ 4 సి వసంత ,ఐదు కే నరసింహారెడ్డి ,ఆరు ఎం శ్రీనివాసులు,7 అనంత అలివేలమ్మ, ఎనిమిది బాదం రమేష్ ,9 సుంకరి అలివేల ,పది నభి రహిమాన్ ,11 ఆసిఫా బేగం ,12 డి లక్ష్మి 13 కొత్త శ్రీనివాసులు 14 నజీమా 15 గౌసియా బేగం 16 కూచికుళ్ళసింధు ,17పి రాజేశ్వరి , 18 బి చంద్రకళ 19 కె సునీత 20 ఎం పద్మ 21 టి శంకర్ ,22 మాధవి 23 టి సునీంద్ర ,24 ఎండి నిజాం ,ఎంపిక అయ్యారు. టిఆర్ఎస్ అభ్యర్థుల జాబితా ఒకటో వార్డు అభ్యర్థి అర్జునయ్య రెండో వార్డ్ అభ్యర్థి తిమ్మాజిపేట పాండు మూడో వార్డు అభ్యర్థి గుంపాల కవిత ఎల్లయ్య ,నాలుగో వార్డ్ అభ్యర్థి పుట్టా యాదమ్మ ఐదవ వార్డు అభ్యర్థి బొల్లారం వెంకట రాములు ,ఆరో వార్డు అభ్యర్థి జెడ్ కిషోర్ ,ఏడవ వార్డు అభ్యర్థి ఈసం జయశ్రీ రమేష్ ,గౌడ్ 8 భాస్కర్ రావు ,9 నిర్మల తిరుపతయ్య, పది జయప్రకాష్ నారాయణ చారి ,11 సుమలత కరణ్ లాల్ ,12 జయలక్ష్మి నాగేశ్ ఆచారి ,13 కొత్త గంగాధర్, 14 వ వార్డు రఫీకాసుల్తానా 15వ వార్డు నసీమా బేగం 16 ఆలూరు విజయమ్మ 17 కల్పనా భాస్కర్ గౌడ్ 18 పసుపుల గాయత్రి లక్ష్మయ్య,19 వాణి పార్థసారథి ,20వ వార్డు పురం అలివేల మురళీధర్, 21 పడిగే రవీందర్ 22 నెల్లికొండ సుమతి 24 ప్రమోద్ కుమార్ 23 పాలమూరు శివయ్య పోటీలో ఉన్నారు. బిజెపి అభ్యర్థుల జాబితా ఒకటవ వా వార్డు వంగ శ్రీనాథ్ గౌడ్ రెండు కొత్త యాదగిరిరావు మూడు లక్ష్మి నాలుగు జాజాల కీర్తి, 5 బి వరుణ్ 6 వై శ్రీనివాసులు ,ఏడు రేణుక ,ఎనిమిది చవ్వప్రమోద్ కుమార్ ,తొమ్మిది రుద్రమదేవి 10 గాడి సుధాకర్ 11 ప్రమీల 12 సౌజన్య 14 తోకల శ్రీదేవి 15 తెప్పగాయత్రి 16 సంపత్ 17 మమత 18 సునీత 19 దొడ్ల రాధా 20 కే రాజు 21 రత్నావతి సునీత 23 తెప్ప విష్ణువర్ధన్ 24 రాము సిపిఐ నుండి మానస గోపి చారి సిపిఎం నుండి ఆర్ శ్రీనివాసులు పోటీ చేస్తున్నారు.

## భూభారతి సర్వే సమగ్రంగా నిర్వహించాలి : కలెక్టర్ సిక్త పట్నాయక్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** భూభారతి సర్వే సమగ్రంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న భూభారతి సర్వే ప్రోగ్రాంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా మొదటి విడతలో కోస్గి కొత్తపల్లి నారాయణపేట షేర్ని పల్లి నర్వ జంగం రెడ్డిపల్లి లలో సర్వే చేయు నిమిత్తం ఫెంటాక్ అడ్వాన్స్ సహాయంతో సర్వే చేయుటకు గ్రామ సభలు నిర్వహించుటకు జిల్లా సర్వే అధికారి ఎ.డి.వేణు గోపాల్ రెడ్డి,వారి సిబ్బంది సర్వే పరికరం విధివిధానాల గురించి జిల్లా కలెక్టర్ కు వివరించడం జరిగిందన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి : డిఆర్‌డిఓ చిన్న ఓబులేష్



**కల్వకుర్తి సూర్యన్యూస్:** మహిళలు ఆర్థికంగా ఎదగాలని డిఆర్‌డిఓ చిన్న ఓబులేష్ అన్నారు. కల్వకుర్తి మండల సమాఖ్య భవనంలో మహిళా సాధికారత కోసం లోకస్ అజివిక లకపతిదీదీ పై కల్వకుర్తి, వెల్దండ, వంగూర్, చారకొండ, ఊర్కొండ మండలాల ఏపీఎం, సీసీ, వివోఏలకు మంగళవారం శిక్షణా కార్యాక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా గ్రామీణాభి వృద్ధి అధికారి చిన్న ఓబులేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి మహిళా సమాచారం ఆన్ లైన్ లో నమోదు చేయాలని, బ్యాంక్ నుండి , స్త్రీనిధి నుండి తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించాలని సూచించారు. కార్యక్రమంలో స్త్రీనిధి రిజినల్ మేనేజర్ మహేందర్, డీపీఎం బాష, ఏపీఎం లు చంద్రయ్య, జంగయ్య, శ్రీదేవి,, శ్రీనివాస్, జంగయ్య, మహిళ సమాఖ్య ఆధాక్షురాలు పద్మ, కార్యదర్శి అలివేలమ్మ, కోశాధికారి వసంత, సీసీలు, వివోఏలు ఉన్నారు.

## మండల కేంద్రంలో మాజీ మంత్రి జన్మదిన వేడుకలు



**మిడ్జిల్ సూర్య న్యూస్:** మాజీ మంత్రి లక్ష్మారెడ్డి జన్మదినాన్ని మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో కేక్ కట్ చేసి, ర్యాలీగా బయలుదేరి ఆయన జన్మదిన సందర్భంగా నిర్వహించే రక్తదాన శిబిరానికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాండు యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లు బాల్ రెడ్డి, శశిరేఖ బాలు, మాజీ ఎంపీపీ సుదర్శన్, మాజీ సర్పంచులు నారాయణరెడ్డి, జంగారెడ్డి, శ్రీనివాసులు, నాయకులు గంజి కృష్ణ, గంజి శేఖర్, భాస్కర్ చారి, వెంకటయ్య, బంగారు, భీమ్ రాజ్, శ్రీనివాసులు, నరసింహా, లక్ష్మణ్ నాయక్, విజ్, ప్రశాంత్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రుసుంపల్లి పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి



**గండీడ్ మేజర్ న్యూస్:** గండీడ్ మండలం రుసుంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. ఎఫ్.ఎల్.ఎస్ పరీక్షకు మూడవ తరగతి విద్యార్థులను సన్నద్ధం చేయాలని తెలిపారు. ప్రతి విద్యార్థికి అర్థమయ్యే విధంగా ప్రత్యేక శ్రద్ధతో బోధనోపకరణాలు ఉపయోగించి బోధన చేయాలని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో మండల ఎంఈఓ రుద్రారం జనార్ధన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకాంత్ పాల్గొన్నారు.

# కొల్లాపూర్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరబోతోంది

### - మంత్రి జూపల్లి ధీమా







**కొల్లాపూర్. సూర్యన్యూస్:** మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఏకపక్ష విజయంతో మున్సిపాలిటీని కైవసం చేసుకుంటుందని జూపల్లి కృష్ణారావు ధీమా వ్యక్తం చేశారు. ఈ నెల 11న జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు మంత్రి జూపల్లి కృష్ణారావు బీ--ఫారమ్స్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ఇప్పటికే అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే పార్టీ విజయానికి బాటలు వేస్తున్నాయని అన్నారు. 19 వార్డులలోనూ కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేస్తూ, అభ్యర్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కొల్లాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థుల గెలుపు ఖాయమన్నారు. 1వ వార్డ్ పసుల సుజాత వెంకటేష్,2వ వార్డ్ ఉడుతల జయలక్ష్మి మహేష్ యాదవ్, 3వ వార్డ్ మాచుపల్లి సరోజ బాలస్వామి, 4వ వార్డ్ ఎమ్‌డీ ఖాదర్ పాషా,5వ వార్డ్ మేకల రమ్య నాగరాజు,6వ వార్డ్ జ్యోతి రెడ్డి సత్యం, 7వ వార్డ్ బరిగేల శ్రీలక్ష్మి వేణుగోపాల్ యాదవ్,8వ వార్డ్ అన్వర్ పాషా,9వ వార్డ్ షేక్ రహీం పాషా,10వ వార్డ్ బోరెల్లి మహేష్,11వ వార్డ్ గుండ్రాతి స్వప్న శిల్ప కిరణ్ తేజ గౌడ్,12వ వార్డ్ మేకల కిషోర్ యాదవ్, 13వ వార్డ్ వంగ అనూష రాజశేఖర్ గౌడ్,14వ వార్డ్ సిబ్బడి నరసింహ రావు, 15వ వార్డ్ మానవ-పాడు నరసింహ, 16వ వార్డ్ పెబ్బేటి శేఖర్,17వ వార్డ్ కర్నె శివ, 18వ వార్డ్ పాటపర్ల శ్రీదేవీ గౌతమ్ గౌడ్,19వ వార్డ్ కాటమోని లహరి వేణుగోపాల్ గౌడ్. ఈకార్యక్రమంలోనాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# అమృత్ స్కీం నిధులతో వార్డును అభివృద్ధి చేస్తా

### - 37వ వార్డు బిజెపి అభ్యర్థి శ్రీలేఖ రాజు





**మహబూబ్‌నగర్ బ్యూరో, సూర్య న్యూస్ :** జరుగబోయే మున్సిపల్ కార్పోరేష్ ఎన్నికల్లో 37వ వార్డు నుండి పోటీచేస్తున్న బిజెపి అభ్యర్థి శ్రీలేఖ రాజు మంగళవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చిన్నదార్‌పల్లి తాండ, కోయిల్‌కొండ క్రాస్ రోడ్, యన్‌పి వెంకటేష్ గృహం ప్రాంతాలలో తిరిగి ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. తాను కార్పోరేటర్‌గా గెలిస్తే అమృత్ స్కీం కేంద్ర నిధులను తీసుకొచ్చి వార్డును అభివృద్ధి పరుస్తాన్నారు. టిడి గుట్ట ప్రాంతంలో రైల్వే ఒవర్ బ్రిడ్జ్ మంజూరి కావడం, బైపాస్ రావడం తమ ప్రాంతం తొందరగా అభివృద్ధి జరిగేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తామని తెలిపారు. స్థానిక ఎంపి డికె అరుణ సహకారంతో తన వార్డుకు పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి అభివృద్ధి సహకరిస్తాన్నారు.

## నామినేషన్ల ఉపసంహరణ ముగింపు

### - నాగర్‌కర్నూల్ మునిసిపల్ 24 వార్డుల్లో 102 మంది బరిలో

**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్యన్యూస్:** నాగర్‌క ర్నూల్ మునిసిపాలిటీ పరిధిలోని 24 వార్డులకు సంబంధించి నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ మంగళవారం ముగిసినట్లు ఎన్నికల కమిషనర్ నాగిరెడ్డి తెలిపారు. ఉపసంహరణ అనంతరం మొత్తం 102 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచినట్లు ఆయన వెల్లడించారు.



వార్డుల వారీగా అభ్యర్థుల సంఖ్యను పరిశీలిస్తే 1వ వార్డులో నలుగురు 2వ వార్డులో 7 మంది, 3వ వార్డులో నలుగురు , 4వ వార్డులో 5 మంది, 5వ వార్డులో 7 మంది, 6వ వార్డులో 5 మంది, 7వ వార్డులో నలుగురు , 8వ వార్డులో 6 మంది, 9వ వార్డులో ముగ్గురు , 10వ వార్డులో నలుగురు , 11వ వార్డులో ముగ్గురు , 12వ వార్డులో నలుగురు 13వ వార్డులో ముగ్గురు , 14వ వార్డులో 5 మంది, 15వ వార్డులో ముగ్గురు , 16వ వార్డులో 5 మంది, 17వ వార్డులో 5 మంది, 18వ వార్డులో ముగ్గురు , 19వ వార్డులో ముగ్గురు 20వ వార్డులో 6 మంది, 21వ వార్డులో 5 మంది, 22వ వార్డులో ఇద్దరు , 23వ వార్డులో ముగ్గురు , 24వ వార్డులో ముగ్గురు చొప్పున అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగియడంతో మునిసిపల్ ఎన్నికల ప్రచారం మరింత ఉత్కంఠభరితంగా కొనసాగనున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : అచ్చంపేట టౌన్, అచ్చంపేట రూరల్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757